

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 27 అక్టోబర్ 2025

పేజీలు 12




గంగనపాలెం వద్ద భారీ వర్షాలు

ఇద్దరు ముఖ్యమంత్రులు సందర్శించిన వంతెన ప్రాంతం

1987లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు

2003లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

తరచూ రాకపోకలకు తీవ్ర అంతరాయం

## వరద ప్రవాహానికి ధ్వంసమైన

# స్వర్ణముఖి కాజ్ వే వంతెన

**వాకాడు, మేజర్‌న్యూస్**

వాకాడు మండలం పరిధిలో ప్రవహిస్తున్న స్వర్ణముఖి నది. స్వర్ణముఖి నదికి ఎగువ ప్రాంతాలైన చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో భారీ వర్షాలు పడినప్పుడల్లా స్వర్ణముఖి నదిలో భారీగా వరద ప్రవాహం పెరిగి వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం - గంగన్నపాలెం గ్రామాల మధ్య వున్న స్వర్ణముఖి కాజువే వంతెన మునిగి పోతుండడం వల్ల తరచూ రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దానికి తోడు వరద ప్రవాహం వచ్చినప్పుడల్లా వంతన దెబ్బతింటుంది. ఇటీవల వచ్చిన వారి వర్షాలు వరద ప్రవాహానికి కాజువే వెంతన చాలా వరకు ధ్వంసం అయినది. ఇలా ప్రతిసారి వరద ప్రవాహం వచ్చినప్పుడు ఎలా వంతెన దెబ్బతిని అధ్వానంగా తయారైంది. రాకపోకలకు అసౌకర్యంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో వచ్చిన వరదల కారణంగా బాలిరెడ్డిపాలెం గ్రామం తీవ్రంగా నష్టపోయింది. ఆ సమయంలో సాక్షాత్తు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్వర్ణముఖి నది పొర్లు కట్టను పరిశీలించేందుకు రావడం జరిగింది.

## నేడు పిజిఆర్ఎస్ కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** "మొంథా" తుఫాను కారణంగా జిల్లా వ్యాప్తంగా నేడు నిర్వహించే ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పిజిఆర్ఎస్) రద్దు పరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఒక ప్రకట నలో తెలిపారు. అన్ని జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికా రులు "మొంథా" తుఫాను కారణంగా సహాయకచర్యలలో ఉన్నందువలన ప్రజలెవ్వరికీ ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా రద్దు చేశామన్నారు. ఈ అంశాన్ని ప్రజలందరూ గమనించి జిల్లా, రెవెన్యు, మండల కేంద్రాలకు వెళ్లరాదని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

### తిరుపతి జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో నేడు జరగవలసిన పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసల్ సిస్టం' (పి.జి.ఆర్.ఎస్)ను వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉండటంతో రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదు దారులు కార్యాలయానికి రావద్దని, అత్యవసర పరిస్థితుల్లో సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. ప్రజలందరూ ప్రభుత్వం విపత్తు నిర్వహణ శాఖ సూచనలను పాటిస్తూ సురక్షితంగా ఉండాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం

## చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం

### హాజరైన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, కూటమి నేతలు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్, పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పాలకమండలి చైర్మన్ జనసేన నేత కొట్టే సాయి ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షుడు మిగతా 2లో..

శ్రీ కపిలేశ్వరాలయంలో ముగిసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి

## హోమం

వివరాలు 8లో





డంపింగ్‌యార్డ్‌తో..

## పొల్లుకట్టకు పొంచివున్న ప్రమాదం

4లో

మొదటిపేజీ తరువాయి వార్తలు

## శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్ , సభ్యుల ప్రమాణ స్వీకారం

కోలా ఆనంద్, కూటమి నేతలు, దేవస్థానం ఈవో టి బాపిరెడ్డి, దేవస్థానం అధికారులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయం ప్రతిష్ట పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నూతన చైర్మన్ కు సూచించారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీకాళహస్తి పట్టణంలో భారీ ర్యాలీగా కూటమి నేతలు, కార్యకర్తలతో కలసి కొట్టే సాయి ప్రసాద్ శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి చేరుకున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం ఆలయంలో సాంప్రదాయపద్ధంగా ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు, బిజెపి నేత కోలా ఆనంద్, కూటమి నేతలు, కార్యకర్తలు చైర్మన్, పాలకమండలి సభ్యులకు అభినందనలు తెలియజేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పదవి కోసం తెలుగుదేశం పార్టీలో ప్రధాన నాయకులు పోటీపడ్డారు.. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కూడా ఎన్నికలల్లో పార్టీ కోసం పనిచేసిన వారిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు సిఫారసు చేశారు.. అయితే కూటమి పొత్తులో భాగంగా శ్రీకాళహస్తి ఆలయం చైర్మన్ జనసేనకు ఇవ్వాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. చంద్రబాబు నిర్ణయాన్ని గౌరవించిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పార్టీలో అసంతృప్త నాయకులకు నచ్చ చెప్పారు. పార్టీ కోసం పనిచేయాలని భవిష్యత్తులో ఇతర పదవులు వరించే అవకాశం ఉందని అన్నారు.. ఇక నూతన చైర్మన్ గా ఎంపికైన జనసేన నేత కొట్టే సాయి ప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు.. ఎమ్మెల్యేగా అన్ని రకాలుగా తన సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద ప్రవాహానికి ధ్వంసమైన స్వర్ణముఖి కాజు వే వంతెన

ఆ సందర్భంగా హై లెవెల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది.కానీ నిధులు విడుదల కాకపోవడంతో వంతెన మరుగున పడిపోయింది. కూటమి ప్రభుత్వ మైన వంతెనకు కృషి చేయాలని తీర ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఇక్కడి వంతెనకు విశేషమైన ప్రాధాన్యత ఉంది. 1987లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మంజూరు చేయించిన స్వర్ణముఖి కాజు వే నిర్మాణం లో వున్న ప్రాంతాన్ని అప్పటి ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు పరిశీలించడం జరిగింది. తర్వాత 2003లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వరదల కారణంగా దెబ్బతిన్న కాజువే, పొర్లు కట్టలను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా యాదృచ్ఛికంగా మూడవ ముఖ్యమంత్రిగా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇక్కడి స్వర్ణముఖి నదిపై హైలెవల్ వంతెనకు శంకుస్థాపన చేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

# మొంథా తుఫాను వస్తోంది..ఎమ్మెల్యే గురజాల

- ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి
- లోతట్టు ప్రాంతాల ప్రజలకు సహాయ సహకారాలు అందించడానికి అధికార సిబ్బంది తెలుగుదేశం నాయకులు అందుబాటులో ఉండండి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ తుఫాన్ దూసుకొస్తుంది ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ అధికార సిబ్బందితోపాటు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలకు సహాయ సహకారాలు అందించడానికి అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సూచించారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు మొంథా తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశాలతో.. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, స్థానిక తెదేపా నాయకులు క్షేత్రస్థాయి లో పర్యటిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు కుమారస్వామి యాదవ్, ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది, మున్సిపల్, పోలీసు అధికారులను, స్థానిక తెదేపా నాయకులు సమన్వయం చేసుకొని ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సంతపేట, వీరభద్ర కాలనీ, తేనెబండ ప్రాంతాల్లో అర్ధ రాత్రి వర్షంలోనే వెళ్లి స్థానిక ప్రజలను అప్రమత్తం చేశారు, నీటికి అడ్డంకులు లేకుండా అవసరమైన ప్రాంతాల్లో జేసీబీలతో తవ్వించి నీటి మట్టాలను తగ్గించేం దుకు చర్యలు తీసుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం 6వ వార్డు కనికాపురం చెరువులో నీటిమట్టం పెరగడంతో అక్కడికి చేరుకొని స్థానికులను అప్రమత్తం చేశారు. నిల్వ నీరు వెళ్లెందుకు వీలుగా కాలువలో అప్పటికప్పుడే పూడిక, అడ్డంకులు తీయించారు. జేసీబీ వెళ్లలేని ప్రాంతాల్లో మనుషులతో కాలువ తీయించి నీటిమట్టం పెరగకుండా చూశారు. గుడిపాల మండలంలో గుడిపాల మండలం నంగమంగళం గ్రామ పంచాయతీ గురుగునత్తం గ్రామానికి వెళ్లే దారిలోని అండర్ రైల్వే బ్రిడ్జి నీటితో నిండిపోవడంతో ప్రజలు రాకపోకలు సాగించలేని పరిస్థితి ఏర్పడింది. నిల్వ నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. విషయం రైల్వే అధికారులకు తెలియజేసి సత్వరం చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ మహేశ్వర్, వార్డు కార్యదర్శులు, స్థానిక తెలుగుదేశం నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూమి పూజలో పాల్గొన్న నెలవల



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని తల్వాయిపాడు గ్రామంలోని శివాలయం వద్ద నవ గ్రహాలు ఏర్పాటు చేయడం కొరకు తల్వాయిపాడు గ్రామస్తులు భూమి పూజ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేసి భూమి పూజను ప్రారంభించారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,చిల్లకూరు వ్యవసాయ ప్రాథమిక వ్యవసాయ సంఘం డైరెక్టర్ పెళ్ళకూరు గోపాల్ కృష్ణా,స్థానిక మాజీ సర్పంచ్ గంగాబత్తిన శ్రీనివాసులు,నాయకులు మదన్ మోహన్ నాయుడు,నేలువల్లి సిద్దులయ్య నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## బండకుంట చెరువు కట్టను పరిశీలించిన అధికారులు



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలం చామనేరు గ్రామ పంచాయతీ బండకుంట చెరువు కట్టను ఆదివారం తాహసిల్దార్ హనుమంతు, ఎంపీడీవో బాలాజీ, ఇరిగేషన్ ఎఈ లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చెరువు కట్ట కొంత మేర బలహీనంగా ఉండటంతో పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి వాణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా ప్రత్యేక అధికారిగా పిఎస్.గిరిష

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లాకు ప్రత్యేక అధికారిగా పి ఎస్ గిరిష ఐఏఎస్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను నేపథ్యంలో కలెక్టర్కు సహాయ సహకారాలు అందించడానికి నియమించింది. తుఫాను ప్రభావం తగ్గి సాధారణ పరిస్థితులు వచ్చేంత వరకు జిల్లాలో విధులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది.



## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..
### - సీఐ హనుమంతప్ప

**ఎస్ఆర్‌పురం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం సర్కిల్ పరిధి లో ఎస్ఆర్ పురం కార్వేటినగరం పాలసముద్రం వెదురు కుప్పం మండలాల్లో భారీ వర్షాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్వేటినగరం సిఐ హను మంతప్ప అన్నారు ఆదివారం ఎస్ఆర్ పురం మండలం జిఎంఆర్ పురం వాగును అలాగే పాపిరెడ్డి పల్లె వాగును సీఐ హనుమంతప్ప ఎస్సై సుమన్ పరిశీలించారు అలాగే వాగు వద్ద రెడ్ రిబ్బన్ బారికెట్లు ఏర్పాటు చేశారు అనం తరం సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు పిల్లలు చెరు వులు వాగులు, కుంటలు నీటి ప్రవాహమున్నచోటకు వెళ్లకూడ దని తెలిపారు అలాగే ఈ భారీ వర్షాలు మూడు రోజులు ఉన్నాయి కావున ప్రజలకు ఏదైనా ఇబ్బంది కలిగిన వెంటనే సీఐ నెంబర్ 9440900689... ఎస్సై నెంబర్ 9440 900692 కు సమాచారం ఇస్తే వారికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హరిప్రసాద్ వజ్రవేలు పాల్గొన్నారు.

# శభాష్ సారథి..అంటూ అభినందించిన సీఎం చంద్రబాబు

## దుబాయి పర్యటనలో సీఎంను కలిసిన సౌదీ ప్రవాస భారతీయులు




**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి మండలం, రవణప్పగారిపల్లెకు చెందిన సౌదీ అరేబియా ఎన్ఆర్ఐ టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వడ్లమూడి సారధినాయుడుని శభాష్ అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం దుబాయిలో పర్యటనకు వెళ్లిన సీఎంను సౌదీ అరేబియాలో ఉన్న టీడీపీ ప్రవాస భారతీయులు కలిసారు. దుబాయ్ లోని లెమేరీడియన్ హోటల్‌లో "తెలుగు ప్రవాస భారతీయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరయ్యారు. ఈసందర్భంగా సీఎం విమాన చార్జీలు లక్షలు ఖర్చు పెట్టుకుని 2024 ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయం కోసం వేల సంఖ్యలో తెలుగు ప్రవాస భారతీయులు హాజరై ప్రచారం నిర్వహించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ అధ్యక్షులు రావి రాధాకృష్ణ సౌదీ అరేబియా టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వడ్లమూడి సారధి నాయుడు ప్రపంచంలోని ప్రవాస భారతీయులలో వారందరిలోకెల్లా సౌదీ నుంచి ఏపీలో 5 వేల మందికి ఫోన్ చేసి (ఇన్ఫ్లుయెన్సర్స్ కాల్స్ )ఓటర్లను ప్రభావితం చేసారని, తరువాత తన సొంత ఖర్చులతో ఆంధ్రప్రదేశ్ కు వచ్చి సార్వత్రిక ఎన్నికలలో ప్రత్యక్షంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారని తెలిపారు. దీంతో సీఎం చంద్రబాబునాయుడు శభాష్ సారథి అంటూ అభినందించి తన వివరాలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకుని, ఇండియాకు వచ్చాక తప్పకుండా కలవాలని సూచించారని సారధినాయుడు తెలిపారు. సీఎం తనను అభినందిచడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, బాబు ప్రోత్సాహంతో టీడీపీ మరింత బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ యాజమాన్యంతో / కూటమి ప్రభుత్వం కుమ్మక్కు

- విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల కొనుగోలు చేయడంలో లోగుట్టు తెలపాలి
- డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్



**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ శాఖలో భారీ అవినీతికి పాల్పడిన వైసిపి పార్టీకి చెందిన షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ కాంట్రాక్టర్ తో కూటమి ప్రభుత్వం ఏ విధంగా కాంట్రాక్టు కుదుర్చుకొందని రాయలసీమ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ కాంట్రాక్టర్ తో ఒప్పందం కుదుర్చుకుని అన్ని రాష్ట్రాల కంటే కూడా అత్యధిక ధరతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను కొనుగోలు చేయడంలో కూటమి ప్రభుత్వ లోగుట్టు తెలపాలన్నారు. తక్షణం వారికి కేటాయించిన విద్యుత్ పరికరాల సరఫరా టెండర్లను రద్దుచేసి అవినీతికి పాల్పడినందున ఆ సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. 25 కెవిఎ ట్రాన్స్ఫార్మర్లను దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన గత వైసిపి, ప్రస్తుత కూటమి ఏపీ ప్రభుత్వాలు షిరిడిసాయి కాంట్రాక్టర్‌తో ఎక్కువ ధరకు కొనుగోలు చేయడం వెనుక అంతర్యమేమిటన్నారు. ఈ ఆర్థిక భారం మొత్తాన్ని ప్రజలపై వేస్తూ ప్రజల నడ్డి విరుస్తోందని ధ్వజమెత్తారు. ఇంత భారీ అవినీతి జరుగుతున్నా ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి నోరెత్తి ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే భారీ అవినీతిపై సీఎం స్పందించి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వారిచే లేదా సిబిఐ వారిచే విచారణ చేయించి ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా వారి టెండర్లను రద్దు చేసి, అవినీతి జరిగిన మొత్తాన్ని ఆ సంస్థ నుంచి రాబట్టాల్సిందిగా వెంకటసుబ్బారెడ్డి కోరారు.

# విఘ్నేశ్వరస్వామి ఆలయంలో కుంభాభిషేకం



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మండలం అన్నూరు పంచాయతీలో నూతనంగా నిర్మించిన వినాయక స్వామి అయ్యప్ప స్వామి మందిరం లో కుంభాభిషేకానికి వైభవంగా వేద పండితులు మంత్రులు వచ్చారు నడుమ అంగరంగ వైభవంగా కుంభాభిషేకాన్ని నిర్వహించారు. అంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న,.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, మండల కార్యదర్శి ఉదయ్, ధనంజయ రెడ్డి లోకనాథ్ రెడ్డి మునిస్వామి రాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 22న దక్షిణ భారతీయ బ్రాహ్మణ వధూవరుల

# వివాహ పరిచయ వేదిక..

-డాక్టర్ నస్పం నరసింహాచార్య వెల్లడి



**తిరుపతిసిటీ, మేజర్ న్యూస్** 2026 ఫిబ్రవరి 22వ తేదీ ఆదివారం స్థానిక కరకంబాడి రోడ్డు, మంగళంలోని శ్రీ ఉద్దండ గణపతి వేద పాఠశాల నందు తిరుపతి జిల్లా బ్రాహ్మణ సంఘాల సేవా సమితి ఆధ్వర్యంలో దక్షిణ భారతీయ (ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు) బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నొస్పం నరసింహాచార్య, ప్రధాన కార్యదర్శి తిరుపతి వేదం హరిప్రసాద్ లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు కార్యక్ర మానికి సంబంధించిన కరపత్రాలను సేవా సమితి ప్రతినిధులతో కలిసి వారు ఆవిష్కరించారు. సమావేశంలో సేవా సమితి గౌరవాధ్యక్షుడు పిపిఎస్ఎస్.ప్రతాప్(బాబు స్వామి), జిల్లా కోశాధికారి దర్భా తులసి రామ్ శర్మ, కార్యనిర్వహణ అధ్యక్షుడు కొత్తపల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు ఎస్.రెడ్డి ప్రకాష్,శివకుమార్ శర్మ, సంయుక్త కార్యదర్శులు బాలాజీ రావు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పాలనలోనే..తిరుపతి అభివృద్ధి

-తిరుపతి అభివృద్ధికి ఎవరు అడ్డుపడినా ఉపేక్షించం




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** తిరుపతిలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి మొత్తం ..గతంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు,అప్పటి ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారకరామా రావు, ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలోనేనని టిడిపి సీనియర్ నేత, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మొన్నటి రోజున జరిగిన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో వైసిపి కార్పొరేటర్ల తీరు బాధాకరమన్నారు. తిరుపతిని గ్రేటర్ తిరుపతి గా చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్థిరమైన అభిప్రాయం కలిగి ఉన్నారన్నారు. గ్రేటర్ తిరుపతికి కూటమి పార్టీల నాయకులు అడ్డుపడుతున్నారని వైసీపీ వారు దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. వారు రాజకీయాలు చేసేటప్పుడు,అలాగే ఒకరిపై ఆరోపణ చేసేటప్పుడు సరైన అవగాహన కలిగి ఉండి మాట్లాడాలన్నారు.చంద్రగిరి మండలంలోని మూలపల్లి చెరువును నింపి తద్వారా అనేక గ్రామాలకు ఆ నీటిని సరఫరా చేయాలని సీఎం నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయం అన్నారు. శ్రీనివాస మంగాపురం నుండి శ్రీకాళహస్తి వరకు ఉన్నటువంటి స్వర్ణముఖి నదికి ఇరువైపులా 100 మీటర్ల రోడ్డు నిర్మాణానికి త్వరలో శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో తిరుపతి మరింత అభివృద్ధి చెందుతుందని,కావున జరిగే అభివృద్ధికి ఎవరు అడ్డుపడిన ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ అభివృద్ధిలో కుల మతాలకు,పార్టీలకు అతీతంగా ప్రతి ఒకరిని కలుపుకుని ముందుకెళ్తామని నరసింహ యాదవ్ తెల్పి చెప్పారు. సమావేశంలో నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, నాయకులు పాతకం వెంకటేష్,సుబ్బు యాదవ్,గంజి సుధాకర్ రెడ్డి,రవి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం ఎంపీకి జబ్బాల శ్రీనివాసులు సన్మానం



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** ఆదివారం అనంతపురం పార్లమెంట్ సభ్యు డు అంబికా లక్ష్మీనారాయణను సౌత్ ఇండియా ఓబీసీ అధ్యక్షుడు, ఆంధ్ర ప్రదేశ్ ఇండియా ఇంటర్నేషనల్ రాష్ట్ర అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు ఓబిసి నాయకులతో వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈనెల 12వ తేదీ విజయవాడలో జరిగిన ఓబీసీ సెమినార్ నందు జరిగిన చర్చల గురించి ఎంపీకి వివరించారు. పార్లమెంట్ హౌస్ లో ఓబీసీలకు చట్టసభల్లో అదేవిధంగా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, బీసీ మహిళలకు సబ్ కోటా కింద 50 శాతం రిజర్వేషన్ గురించి చర్చించడం, భవిష్యత్తులో ఓబిసిల హక్కుల కోసం తాను సంపూర్ణంగా సహకరిస్తానని ఎంపీ తెలిపారని జబ్బాల శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజా, సోము,లింగమూర్తి,గుంటూరు అనిల్, చిరుతల విటల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వసుంధర జ్యువెలర్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మేయర్ డా.శిరీష




**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి రేణిగుంట రోడ్డు హోటల్ బ్లిస్‌లో వసుంధర గోల్డ్ అండ్ డైమండ్స్ వారు ఏర్పాటు చేసిన రెండు రోజుల (26,27) జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను తిరుపతి నగర పాలక మేయర్ డాక్టర్ శిరీష ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వసుంధర గోల్డ్ అండ్ డైమండ్ అంటే మనందరికీ తెలిసిన బ్రాండే, అందరికీ అందుబాటులో గోల్డ్ అండ్ డైమండ్స్ అందించడం వీరి ప్రత్యేకత అన్నారు. విజయవాడ,విశాఖపట్నం, హైదరాబాద్ లలో బ్రాంచులు కలిగి ఉన్న వీళ్ల ప్రతి సంవత్సరం లాగానే తిరుపతిలో రెండు రోజులు జ్యువెలరీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. అనంతరం వసుంధర గోల్డెన్ అండ్ డైమండ్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీదేవి మాట్లాడుతూ విజయవాడ షోరూమ్ ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక లక్కీ డ్రా ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో రెండు లక్షల పైన కొనుగోలు చేసిన వారికి కూపన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నేడు (సోమవారం) సాయంత్రం 7 గంటలకు నిర్వహించే లక్కీ డ్రా లో కూపన్ ద్వారా గెలుపొందిన వారికి డైమండ్ రింగ్ బహుమతిగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో వసుంధర గోల్డ్ అండ్ డైమండ్స్ నిర్వాహకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుక్ ముద్దు కృష్ణ కుటుంబానికి 25 లక్షలు ఇవ్వాలి

-సిఐటియు డిమాండ్

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన శ్రీ పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాల హాస్టల్ నందు కుక్ గా పనిచేస్తూ విధి నిర్వహణలో మృతి చెందిన ముద్దుకృష్ణ కుటుంబానికి 25 లక్షల పరిహారం అందజేయాలని సిఐటియు నగర కార్యదర్శి టి. సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. టిటిడి విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య అలాగే భవనాల సంఖ్య పెరుగుతున్నాయే కానీ దానికి తగ్గట్టుగా ఉద్యోగులను నియమించుకోవడంలో టీటీడీ యాజమాన్యం విఫలమైందని దుయ్యబట్టారు. వెంటనే విద్యార్థులకు తగ్గట్టుగా సిబ్బందిని కూడా నియమించి ఉద్యోగుల పనిభారాన్ని తగ్గించాలన్నారు. అదే విధంగా పొరుగు సేవల ఉద్యోగులపై యాజమాన్యం చిన్నచూపు చూస్తోందని ఇతర విభాగాల ఉద్యోగులతో పోలిస్తే వీరికి వేతనాలు కూడా తక్కువేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారి శ్రమను దోపిడీ చేయడం మాని వారికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదు తహశీల్దార్



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పాటు వాయుగుండం రానున్న రెండు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కార్వేటి నగరం తహశీల్దార్ నాగరాజు తన సిబ్బందిని ఆదేశించారు. కార్వేటి నగరం మండల ప్రజలు ప్రత్యేక అవసరాల కోసం, మీరు 94910 77031 నంబర్‌కు కూడా సమాచారం చేయవచ్చు అని తెలిపారు.

# ప్రైవేట్ బస్సులపై ఆకస్మిక తనిఖీలు..



**సూళ్ళూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు శనివారం రాత్రి సూళ్లూరుపేట సమీపంలో ఉన్న టోల్ ప్లాజా వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై నాయుడుపేట రూరల్ సిఐ . సంగమేశ్వరరావు, ఆర్టీ ఓ అనిల్ కుమార్, దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్, సూళ్లూరుపేట ఎస్సై బ్రహ్మనాయుడు, ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పలు చోట్ల ప్రమాదాలు చోటు చేసు కోవడంతో వాటిని దృష్టిలో ఉంచుకొని ఈ తనిఖీలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. అంటే కాకుండ బస్సులకు సంబంధించిన పత్రాలు, లగేజి పరిమితి వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అదే విధంగా డ్రైవర్లుకు డ్రంక్ అండ్ డ్రైవ్ సంబంధించి టెస్టులు కూడ నిర్వహిస్తున్నారు.

# ఆస్తి నష్టం- ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటాం: కలెక్టర్

**వాకాడు, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను ప్రభావంతో ఆస్తి నష్టం-ప్రాణనష్టం జరగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమై ఉండా



లని, ప్రజలందరూ ఇళ్లలోనే ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. ఆదివారం వాకాడుమండలం బాలిరెడ్డి పాలెం గ్రామంలోని స్వర్ణముఖినది పొర్లకట్లను పరిశీలించారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మొంతా తుఫాను ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు, 60, 70 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వస్తాయని వాతావరణ శాఖ సూచించిందని, జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు, సముద్రంలో మత్స్యకారులు బోట్లతో సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని ఇప్పటికే తెలియజేశామన్నారు, సముద్రం వద్ద గస్తిని ఉంచాలన్నారు. జిల్లాలోని సులూరుపేట, నాయుడుపేట, కోట వాకాడు చిల్లకూరు గూడూరు ఏరియాలో ఎన్‌డిఆర్‌ఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు, ఇరిగేషన్ అధికారులు తుఫాను సమయంలో కాజ్ వేలు, నదులలో, దూలలో, వాగులు వంకలలో వరద నీరు ఎక్కువైనప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, ఎలక్ట్రికల్ అధికారులు తుఫాన్ సమయంలో విద్యుత్తును ఆగకుండా అందించేలా ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తుఫాను ప్రభావంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు, ఆస్తి నష్టం ప్రాణా నష్టం జరగకుండా కాపాడుకోవాలన్నారు, లోతట్టు ప్రాంతాలలో తుఫాను సమయంలో ఇళ్లల్లోకి వరద నీరు వచ్చే అవకాశం ఉందని, ఆ సమయంలో భవనాలలో సురక్షితంగా ప్రజలను చేర్పించాలన్నారు. నిత్యవసర సరుకులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు రెవెన్యూ అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కంట్రోల్ రూమ్ వద్దనే అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవాలని సూచించారు. ఆయన వెంట ట్రైని కలెక్టర్ సందీప్ రఘువంశి, ఇన్చార్జి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయి ప్రసాద్, ఇరిగేషన్ బ్యారేజ్ ఏఈ శ్రీనివాసులు, పిఆర్ఏఈ కిరణ్, ఆర్డబ్ల్యూసి ఏఈ సుమాంజలి, ఎంఈఓ నసీం అలీ, ఏఈ ట్రాన్స్కో విజయలక్ష్మి, ఏఓ దీప, మండల పార్టీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, నాయకులు అరుణ్‌కుమార్, నెల్లూరు సుధాకర్ రెడ్డి, తిరుమూరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి పమాణ స్వీకారంలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు

### మంత్రి నాదేండ్ల మనోహర్‌తో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు భేటీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ర్మకర్తల మండలి చైర్మన్‌గా ఆదివారం కొట్టేసాయి ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు హాజరై చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్‌ను కలిశారు. అనంతరం ఈవో బాపిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోగినేని భాస్కర్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, సత్రవాడ ప్రవీణ్, అంజూర్ సుధాకర్, గోగినేని సురేష్ నాయుడు, గల్లా సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# మొంథా తుఫాన్ దూసుకొస్తోంది


### ప్రజలు అప్రమత్తంగా ఉండండి.. అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టండి
### ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మొంథా' తుఫాన్ దూసుకొస్తున్న నేపథ్యంలో.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచించారు. అంతేకాకుండా ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా బలపడి, క్రమంగా పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా, సోమవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందన్న భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో.., ఢిల్లీ ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అప్రమత్తమయ్యారు. ఈ తుఫాను తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. తుఫానును ఎదుర్కోవడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఎంపీ ఆదేశించారు. తుపాను వల్ల కలిగే నష్టం అంచనా, పరిహారం, దాని పంపిణీ, పునరుద్ధరణ పనులు పూర్తయ్యే వరకు ప్రత్యేక అధికారులు తమ విధులను సక్రమంగా కొనసాగించాలని సూచించారు. ప్రస్తుతం, వాయుగుండం విశాఖ పట్నానికి 920 కి.మీ, కాకినాడకు 920 కి.మీ, పోర్టుబ్లెయిర్‌కు 510 కి.మీ, చెన్నైకి 890 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణ శాఖ అధికారుల ద్వారా తెలుస్తోందని చెప్పారు. ఇది క్రమంగా బలపడి తుపానుగా మారే అవకాశం ఉన్నందున ముఖ్యంగా నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

## 110 కిలోమీటర్ల వేగంతో దూసుకొస్తున్న మొంథా తుపాను

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం సోమవారం (27.10.25) నాటికి తుపానుగా మారే అవకాశం ఉందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం బీబీసీకి తెలిపింది. "దీని ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం సీనియర్ డ్యూటీ ఆఫీసర్ జగన్నాధ కుమార్ బీబీసీతో చెప్పారు. "మొంథా"గా పిలిచే ఈ తుపాను కాకినాడ సమీపంలో 28వ తేదీ సాయంత్రం తరువాత తీరం దాటుతుందని ఏపీ విపత్తుల నిర్వహణా సంస్థ తెలిపింది. ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. అల్పపీడన ప్రభావంతో రెండు, మూడు రోజులుగా ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే ఈ వర్షాలు ఉన్నట్టుండి కురవడం మధ్యలో ఆగడం. మళ్లీ భారీగా కురవడం కనిపిస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, స్థానిక వాతావరణ పరిస్థితుల వల్ల ఇలా జరుగుతుందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం తెలిపింది.




# పార్టీ బలోపేతం తక్షణ కర్తవ్యం: మంత్రి నాదెండ్ల

**తిరుపతి, మేజర్‌న్యూస్:** జనసేన పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి



శ్రీనివాసులు నివాసంకు విచ్చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజా రెడ్డి లు సాదర స్వాగతం పలికారు. అనంతరం పార్టీ నాయకులను, జనసేన కార్పొరేటర్‌లను, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణాలను మంత్రికి పరిచయం చేశారు. పరిచయ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే ఇంట మంత్రి నాదెండ్ల మనోహర్ తేనీరు సేవించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షులు రాజా రెడ్డి లతో కాసేపు మంత్రి నాదెండ్ల వివిధ అంశాలపై చర్చించారు. పార్టీ బలోపేతం మనందరి బాధ్యతని మంత్రి నాదెండ్ల వారికి దిశానిర్దేశం చేశారు. త్వరలో చేపట్టనున్న పార్టీ సభ్యత్వ నమోదులో ఉమ్మడి చిత్తూరు జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలన్నారు. పార్టీ సానుభూతిపరులు, పవన్‌కళ్యాణ్ అభిమానులను, కార్యకర్తలుగా మలుచుకునేందుకు ప్రాధాన్యతనివ్వాలని ఆయన కోరారు. కొత్తవారిని సీనియర్స్ కలుపుకుని పోయేలా చూడాలన్నారు. జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు వార్డుబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు మంత్రి నాదెండ్ల సూచించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాగా శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొనేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బయలుదేరి వెళ్లారు. శ్రీకాళహస్తి దేవస్థానంకు చేరుకోగా మంత్రి నాదెండ్ల మనోహర్‌కు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఆలయచైర్మెన్ కొట్టేసాయి ప్రసాద్, పాలకమండలి సభ్యులు, జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్, జనసేన ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్‌లు శ్రీకాళహస్తీశ్వరుని, అమ్మవారిని దర్శించుకున్నారు.

# డంపింగ్ యార్డ్ చెత్తతో పొల్లుకట్టకు పొంచి ఉన్న ప్రమాదం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:**



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మీదుగా ప్రవహించే కాళంగినది ఇప్పుడు నిండు కుండలా మారింది, వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణముగా పరిసర ప్రాంతాలలో ఉన్న నదులు, కాలువలు, చెరువులు నీటితో నిండి నిండు కుండల్లా ఉన్నాయ్, దీంతో సూళ్లూరుపేట పట్టణంకు సమీపంలోని జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న పురపాలక సంఘం డంపింగ్ యార్డ్ దగ్గర ప్రమాదం పొంచి ఉంది. డంపింగ్ యార్డ్ శుభ్రం చేయడం కోసం యంత్రాలతో అక్కడ ఉన్న కాళంగి పొల్లు కట్టను కూడా ముందుచూపు లేకుండా లోడెయ్యడంతో అక్కడ ఇప్పుడు ప్రమాద వాతావరణం కనిపిస్తుంది. అక్కడ ప్రస్తుతం డంపింగ్ యార్డ్ డస్ట్‌తో పొల్లుకట్టలాగా వేసి అధికారులు చేతులు దులుపుకున్నారు, దీనివలన ఎలాంటి ప్రయోజనం లేదు నది లోని నీటి ఉధృతికి ఈ డంపింగ్ యార్డ్ డస్టుతో వేసి ఉన్న పొల్లుకట్ట కొట్టుకుపోయే ప్రమాదం ఉంది, దీంతో ఇక్కడ నుండి నీటి ప్రవాహం జాతీయరహదారి వైపుకు ప్రవహించి జాతీయ రహదారి రోడ్‌ను దెబ్బతీసే ప్రమాదం కనిపిస్తుంది. అలాగే ఇక్కడకు సమీపంలో ఉన్న వత్రపాలెంకు కూడా ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అసలే మరో మూడు రోజుల పాటు బారి వర్షాలు కురుస్తాయని ప్రభుత్వ హెచ్చరికలతో కాళంగి నదిలో నీటి ఉధృతి పెరిగి ఎక్కడ పరిస్థితులు ప్రమాదకరంగా మారుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే విజయ శ్రీ, చొరవ తీసుకొని ముందస్తు చెర్యలు చేపట్టాలని కూడా ప్రజలు కోరుకుంటున్నారు. అధికారులు కూడ కాళంగి నది ప్రమాదాలకు గురి కాకుండ తీసుకోవలసిన జాగ్రత్తలను జిల్లా స్థాయిలో ఉన్న అధికారులకు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు పోయి తగుచర్యలు తీసుకోవాలని పట్టణ, 'గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

# నియోజకవర్గంలో చెరువులకు జలకళ.. పొంగి పొర్లుతున్న వంకలు, వాగులు

## పెరిగిన భూగర్భ జల మట్టాలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** కురుస్తున్న భారీ వర్షాలకు చంద్రగిరి నియోజకవర్గంలోని చెరువులు జలకళ సంతరించుకున్నాయి. నియో



జకవర్గంలోని చెరువులు నిండుకుండలా ఉండడంతో వ్యవసాయ పనులకు కొదవ లేదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కురుస్తున్న వర్షాలతో చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని చెరువులు వర్షపునీటితో కళకళలాడుతున్నాయి. ప్రధానంగా చంద్రగిరి మండలంలోని కళ్యాణీడ్యాం వరదనీరు భారీగా చేరింది. మండలంలో జర్లకోన చెరువు, కల్‌రోడ్డుపల్లి చెరువు, నాగల్‌చెరువు, పనపాకంలోని మాలవానిచెరువు జలకళ సంతరించుకుంది. మండ లంలోని కొటాల, నాగపట్ల చెరువులలో మాత్రం నీటి నిల్వ చేరలేదు. చెరువుకు వచ్చే స్లప్లై చానల్స్ అక్రమణలకు గురికావడంతో చెరువులోకి నీరు రాలేదు. రామచంద్రాపురం మండలంలోని శ్రీకృష్ణదేవ రాయలు నిర్మించిన రాయలచెరువు జలకళ సంతరించుకుంది. అనుప్పల్లి నుంచి పెద్దేటి వంక భారీగా పారుతుండడంతో రాయల చెరువులోకి నీరు చేరింది. గోకులాపురంచెరువు, పిళ్ళారీకోన చెరువులు నిండుకుండలా మారి పుష్కలంగా నీరు చేరింది. తిరుపతిరూరల్, పాకాల, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెంలో అన్ని చెరువులలో నీరు చేరింది.

**భారీగా వర్షపాతం నమోదు...** నియోజకవర్గంలో ఇప్పటికే భారీగా వర్షపాతం నమోదైంది. దీనికి తోడున అటవీ ప్రాంతంలో భారీ వర్షా



లు కురవడంతో నియోజక వర్గంలోని పలు సప్లై ప్రవహించాయి. గ్రామాల్లో కాకుండా అటవీ ప్రాంతంలో వర్షాలు భారీగా కురిసింది. మండలాలలో చిన్నగొట్టిగల్లు, ఎర్రావారి పాళెంలో ఎక్కువ వర్షపాతం నమోదైయ్యిందని అధికారులు తెలుపుతున్నారు. ఈసారీ రైతులకు వ్యవసాయ పనులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పలువురు రైతులు తెలుపుతున్నారు.

**తలకోన ఆహ్లాదకరం....** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో మండలంలో కురుస్తున్న వర్షాలకు ఎర్రావారిపాళెం మండలంలో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శేషాచల కొండల్లో కురుస్తున్న భారీ వర్షానికి తలకోన ఏరు ఉధృతంగా ప్రవ హిస్తోంది. తలకోన అడవుల నుంచి వలసపల్లె మీదుగా వెళ్లే తలకోన ఏరు కోటకాడపల్లె రోడ్డు వద్ద జోరుగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. కోటకాడపల్లె పంచాయతీలోని వీర్కాలనీ, వేములవాడ, తడికినుచేనుపల్లె, అయ్యగారిపల్లె, బోయపల్లె, ఓఎస్ గొల్లపల్లె, చెంగాడవాండ్లపల్లె, అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలం దిన్నెల గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి.

**చొరవచూపని అధికారులు....** నియోజకవర్గంలో దాదాపు 50 చెరువులలో వరద నీటితో జలకళ సంతరించుకున్నాయి. ఇరుగేషన్ శాఖ అధికారులు చెరువులను పట్టించుకోవడంలేదని విమర్శ వెల్లువెత్తుతుంది. చెరువులోమరమ్మతులకు ఎలాంటినిధులు మంజూరు చేయక కాలయాపన చేస్తున్నారు. చెరువుల నీళ్లు ఉన్నప్పుడే చేపపిల్లలను వదిలితే భవిష్యత్తులో వేలం ద్వారా చేపలను పట్టుకుని జీవించేవాళ్ళకు సౌకర్యంగా ఉంటుంది.

# మొంథా తుఫాన్ ప్రభావం పట్ల అప్రమత్తంగా ఉండండి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రానికి 'మొంథా' తుపాను ముప్పు ముంచుకొస్తోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ దిశగా కదిలి వాయుగుండంగా మారింది. ఉత్తర-వాయవ్య దిశగా ప్రయాణించి 28న ఉదయానికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉంది. అదే రోజు సాయంత్రానికి కాకినాడ వద్ద తీరాన్ని దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో, ప్రభుత్వం అప్రతమత్తం అయిందని మండల తహసిల్దార్ శ్రావణ్ కుమార్, మండల విద్యుత్ శాఖ ఏఇ తులసి ప్రసాద్‌లు అన్నారు. ఆదివారం



విలేకరులతో తహసిల్దార్ శ్రావణ కుమార్ మాట్లాడుతూ వచ్చే మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నాయని, కుంటలు చెరువులు రహదారుల వద్ద నీటి ప్రవాహం ఎక్కువ ఉన్న ప్రదేశాలకు వెళ్లకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జలాశయం వద్ద ఐదు గేట్లు తెరిచి విడుదల నీటిని విడుదల చేస్తున్నామని చిత్తూరు పెనుమూరు రహదారి వద్ద నీటి ప్రవాహం అధికంగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండి అటువైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ముఖ్యంగా పిల్లల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉంటూ కుంటలు, చెరువులు, వాగులు వద్ద అధిక ప్రవాహం ప్రదేశాలకు దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్లయితే ముందుగా తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ (8125975476) సమాచారం అందించాలని ఆయన కోరారు. అలాగే విద్యుత్ శాఖ ఏఈ తులసి ప్రసాద్ మాట్లాడుతూ మండలం లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఇస్తున్నామని, త్రాగునీటికి, వ్యవసాయానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. మండలంలో వర్షపాతం అధికంగా నమోదై, చెరువులు నిండి, మొరవలు పారుతున్నాయని ఎలాంటి అంతరాయము లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు.వర్షాలవల్ల, గాలుల వల్ల ఎక్కడైనా గ్రామాలలో, పొలాల వద్ద పోల్స్ దెబ్బతిన్న, పడిపోయిన వెంటనే గ్రామాల్లో అందుబాటులో ఉన్న మా సిబ్బందికి తెలియచేస్తే వెంటనే మార్పు చేస్తామన్నారు. 24 గంటలు మా సిబ్బంది గ్రామాలలో అందుబాటులో ఉంటారన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలు విద్యుత్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్స్ దగ్గరగా ఉండరాదని ఏఈ తులసీ ప్రసాద్ కోరారు.

# 28 లోపు తప్పుల సవరణ అవకాశం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇంటర్ విద్యార్థులు పబ్లిక్ పరీక్షల కోసం ఫీజు చెల్లించి ధరాఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ విరాలను ఒకసారి పరిశీలించుకోవాలని ఇంటర్ విద్యా మండలి ఒక ప్రకటనలో సూచించింది. ఈ మేరకు ఆదివారం ప్రత్యేకంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించింది. ఇందులో ప్రధానంగా తమ పేరు, గ్రూప్, మీడియం, పుట్టిన తేదీ పంటి వివరాలలో తప్పుగా నమోదైనా ఈనెల 28వ తేదీలోపు ఆర్ఐఓ కార్యాలయాన్ని సంప్రదించి సరిచేసుకోవాలని అధికారులు సూచించారు.

# ప్రైవేటీకరణ వద్దు అంటూ పుస్తకావిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ప్రక్రియను తక్షణం విరమించుకోవాలని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం యూటీఎఫ్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం గేయానంద్ రచించిన పీపీపీ పేరుతో మెడికల్ కళాశాల ప్రవేటీకరణ వద్దు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రులు సైతం ప్రైవేటు వ్యక్తుల చేతులలోకి వెళ్లిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు వైద్య సేవలు పూర్తిగా దూరమవుతాయని మండిపడ్డారు. దీంతో పాటు ఎంబీబీఎస్ చేయాలనుకున్న గ్రామీణ విద్యార్థులు తీవ్రస్థాయిలో నష్టపోతారని ఆవేధన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు బిర్లా నాయుడు, యూటీఎఫ్ నాయకులు ముత్యాల రెడ్డి, మధు, రామచంద్రా రెడ్డి, నాగరాజ, ఉపాధ్యాయులు. జేవీవీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అలరించిన సాంస్కృతిక పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహతి కళాక్షేత్రం వేదికగా ఆదివారం కోటి ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాస్త్రీయ నృత్య సాంస్కృతిక పోటీలు ఆహుతులను అలరించాయి. ఇందులో కళాకారులు కూచిపూడి, భరతనాట్యం, జానపదం నృత్యాలను కళాకారులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోష్ ప్రాపర్టీస్ అధినేత ఈశ్వర్ ప్రకాష్ హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులకు నాట్య మయూరి అవార్డ్స్‌ను ప్రధానం చేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లలను చిన్నతనం నుంచి విద్యుతో పాటు కళలు, సాంస్కృతిక, ఆటల పోటీలలో తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. దేశ సంస్కృతి కలల పట్ల విద్యార్థులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. శాస్త్రీయ నృత్యం ప్రదర్శించిన కళాకారులకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటుందన్నారు. అనతి కాలంలోనే తిరుపతిలో కోటి ఆర్ట్స్ నిర్వహిస్తున్న సాంస్కృతక కార్యక్రమాలు చాలా చక్కగా ఉన్నాయని అభినందించారు. అనంతరం బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలోసురేంధర్ రెడ్డి, నిర్వహకులు కోటి, అభి, యాంకర్లుగా కామెడీ శాస్త్రి, హరిత పాల్గొన్నారు.

# చిన్న రామాపురంలోకి ఏనుగులు

### భయభ్రాంతులకు గురై తలుపులు వేసుకున్న గ్రామస్తులు

### ఏనుగుల రాకును ముందుగా పసికట్టిన జాగిలాలు

### పంట పొలాల్లోకి కాకుండా.... గ్రామాల్లోకి వస్తున్న గజరాజులు..

### అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు అవగాహన కల్పించిన పోలీస్ అటవీ శాఖ అధికారులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారిపల్లి సమీప గ్రామాల్లో ప్రజలు ఏనుగుల దాడులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు నెలలుగా పంట పొలాలను నాశనం చేస్తున్న ఏనుగుల గుంపులు ఏకంగా ఆదివారం తెల్లవారుజామున చిన్నపురం గ్రామంలోకి రావడంతో గ్రామస్తులు భయాందోళన చెందారు. తలుపులు వేసుకుని ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని గడిపారు. గజరాజుల గ్రామాల్లోకి రావడంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ, అటవీ శాఖ ప్రజలకు అవగాహన కల్పించారు. వివరాలు ఇలా ఉన్నాయి.



**చిన్న రామపురంలోకి ఏనుగులు....** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వగ్రామమైన నారావారిపల్లి సమీపంలోని శేషాపురం కందులవారిపల్లి చిన్న రామాపురం ఎల్లంపల్లి కూచువారిపల్లి గ్రామాలలో గత నాలుగు నెలలుగా ఏనుగుల సంచారం చేస్తూ పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. రైతులు పంట పొలాలను కాపాడడంలో రాత్రిపూట నిద్ర లేకుండా అవస్థలు పడుతున్నారు. పంట పొలాలు నాశనం అవుతున్న తాము ప్రాణాలతో ఉన్నామని గ్రామస్తులు ఉన్నప్పటికీ, ఏకంగా తొమ్మిది ఏనుగుల గుంపు ఆదివారం తెల్లవారుజామున చిన్న రామాపురం గ్రామంలోకి రావడంతో ఒక్కసారిగా గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఏనుగులు గ్రామంలోకి రావడంతో ఒక్కసారిగా అందులో కేకలు వేస్తూ తలుపులు వేసుకొని రెండు గంటల సేపు ఇంట్లో నుండి బయటికి రాలేదు. పంట పొలాలను కాపాడడంలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఏనుగుల గ్రామంలోకి రావడంతో మూలికే నక్కపై తాటికాయ పడ్డ చందంగా వారి పరిస్థితి మారింది.

**ఏనుగుల దాడులను నివారించడంలో వైపల్యం చదుతున్న అటవీశాఖ అధికారులు...** ఈ సమస్య గత కొన్ని సంవత్సరాలుగా ఉంది. అటవీ శవారి ప్రాంతాల్లో సోలార్ పెన్సింగ్ ను ఏర్పాటు చేయాలని 25 సంవత్సరాల వరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సోలార్ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేస్తే కొంతవరకు ఏనుగుల దాడులను నివారించవచ్చని ప్రాథమికంగా అందరూ అభిప్రాయపడ్డారు. దీంతో సోలార్ ఫినిషింగ్ ఏర్పాటు చేస్తే ఏనుగులదాడులు కొంతవరకు తగ్గుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా ఏనుగులు పంటపొలాల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాల్సిన అటవీ శాఖ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారు. పలమనేరు ప్రాంతం నుంచి కొంతమంది ట్రాకర్స్ ను పిలిపించినప్పటికీ వారు కొన్ని రోజుల నుండి వెళ్ళిపోయారు. తిరిగి ఏనుగుల దాడులు ప్రారంభమయ్యాయి. ఏనుగులు దాడులను నివారించేందుకు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

**దండోరా ద్వారా గ్రామస్తులకు అవగాహన...** తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, చంద్రగిరి సబ్ డివిజన్ డీఎస్పీ ఆదేశాల మేరకు చంద్రగిరి ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులతో కలిసి చంద్రగిరి మండలం చిన్నరామాపురం, భీమవరం, బి కొంగర వారిపల్లి, చుట్టూ గ్రామాలలో ఏనుగులు గుంపుగా అడవి ప్రాంతం నుండి గ్రామాలకు వస్తున్నందున ముందస్తు చర్య నిమిత్తం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దండోరా వేయించడం జరిగినది. అదేవిధంగా ఏనుగులు సంచరిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీస్ వారికి మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌లకు వెంటనే సమాచారము తెలియజేయవలెనని పోలీసు శాఖ వారు ప్రజలను కోరారు. సీఐ సురేష్ కుమార్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లోకి పోలీసుల వెళ్లి దండోరా వేయించారు.

## గండ్లు పడిన స్వర్ణముఖి పొర్లు కట్టలను పరిశీలించిన కలెక్టర్

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామం వద్ద స్వర్ణముఖి నదికి తెగిన పొర్లు కట్టలను, బాలి రెడ్డిపాలెం నుండి గంగన్నపాలెం మధ్య కాజ్ వేను ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సంబంధించిన ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ లోతట్టు వేరేలో ఉన్న ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు, మొంతా తుఫాను ప్రభావంతో రాబోయే రెండు మూడు అధికారం యంత్రాగమంతా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే అన్ని చర్యలు తీసుకోవాలని అధికార యంత్రంగానే హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు.

## స్వర్ణముఖి బ్యారేజీని పరిశీలించిన కలెక్టర్

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల కేంద్రమైన వాకాడు వద్ద స్వర్ణముఖి బ్యారేజిని ఆదివారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పరిశీలించారు. బ్యారేజ్‌కు సంబంధించిన ఇరిగేషన్ అధికారుల ద్వారా బ్యారేజ్‌కి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, బ్యారేజీలో నీటిమట్టం ఎంతవరకు ఉంచాలలో ఇరిగేషన్ అధికారులకు సూచించారు. తుఫాన్ సమయంలో వరదనీరుఎక్కువైనప్పుడు బ్యారేజ్ గేట్లును తెరవాలని సూచించారు. ఆయన వెంట ఇరిగేషన్ సూపర్డెంట్ ఇంజనీర్ రాధా కృష్ణమూర్తి, డిఈ ఆనంద్ బాబు, బ్యారేజ్ ఏ ఈ శ్రీనివాసులు, కృష్ణయ్య, నాయకులు, శాఖల అధికారులు ఉన్నారు.



## గంటా ఇంట దోతి వేడుకలో ఎమ్మెల్సీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** పెన్వర్ ఆక్వా కంపెనీ డైరెక్టర్ గంటా మధుకృష్ణ ఇంట జరిగిన దోతి వేడుకల్లో ఎంఎల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. ఆదివారం కర్ణాటక రాష్ట్రం బళ్లారి పట్టణంలో గూడూరు వాస్తవ్యులు పెన్వర్ ప్రాసెసింగ్ ప్లాంట్ మేనేజింగ్ డైరెక్టర్ గంటా మధుకృష్ణ కుమారుడు హేమవెంకట హర్షిత్ ధోతి వేడుకకు హాజరై ఆశీర్వదించారు. రాష్ట్ర ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హాజరయ్యారు. ఇంకా ఈ వేడుకకు సూరిశెట్టి హరికృష్ణ, బత్తల సుబ్బారెడ్డి, కనపర్తి దిలీప్‌రెడ్డి, దువ్వూరు సాయికృష్ణారెడ్డి, చిట్టేటి నారాయణ హాజరైయ్యారు.



## తుఫాన్ కారణంగా వాయిదా పడ్డ నిరసన ర్యాలీ

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నాయకులకు కార్యకర్తలకు తెలియజేయడమేమనగా ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ అక్టోబర్ 28వ తేదిన (మంగళవారం) అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో తలపెట్టిన ర్యాలీని మోంథా తుఫాను కారణంగా వాయిదా వేయడమైనది. త్వరలోనే తదుపరి తేదిని కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రకటించడం జరుగుతుంది మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు.

## చిత్తూరు ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, బంగారుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్‌పి.ధరణి ప్రసాద్‌లు చిత్తూరు జిల్లా ఎస్పీతుషార్ డూడీని కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందుస్తు చర్యలు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** మంథ తుఫాన్ ప్రభావంతో రానున్న నాలుగు రోజులు భారీ నుంచి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాలమేరకు సూళ్లూరుపేట పురపాలక సంఘం కమీషనర్ కె.చిన్నయ్య ఆదివారం సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షిస్తూ జెసిబిలు, పారిశుధ్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు, కార్మికుల సహకారంతో మురుగు కాలువులు, డ్రినేజి కాలవలో నీటి నిల్వలు తొలిగించే పనులను వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో సూళ్లూరుపేట పట్టణ పరిసర పాలతాలైన ప్రధానంగా సాయినగర్, సూళ్లూరు, వట్ర పాలెం, శ్రీనగర్ కాలనీలో ఎక్కడ వరద నీటీతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరమున్న పెద్దపెద్ద తూములను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా వర్షాలు ప్రభావంతో ప్రజలు కూడ అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ సూచించారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు కలెక్టరేట్లో జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రానున్న తుఫాన్ కారణంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈనెల 27 నుండి 29 వ తేదీ వరకు మొంతా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు విషయం గమనించుకొని ఎవరూ కూడా అర్జీలు తీసుకొని కలెక్టరేట్కు రావద్దని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## కోట, వాకాడు మండలాల్లో వరద తాకిడి ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

**కోట/వాకాడు, మేజర్‌న్యూస్:** కోట, వాకాడు మండలాల్లోని వరద తాకిడి ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ పర్యటించి ఆయా ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. మొదటగా వాకాడు స్వర్ణముఖి బ్యారేజ్‌ని పరిశీలించి వరద ప్రవాహం గురించి ఇరిగేషన్ అధికారులను తెలుసుకున్నారు. మండలంలోని బాలిరెడ్డిపాలెం వద్ద స్వర్ణముఖినది కాజవే ప్రాంతాన్ని, అలాగే కోట మండలంలోని దైవాలదెబ్బ గ్రామాన్ని ఆయన పరిశీలించి అక్కడ పరిస్థితులను అధికారులను, స్థానిక నాయకులును అడిగి తెలుసుకున్నారు. బాలిరెడ్డిపాలెం కాజువే వద్ద జెమీన్ కొత్తపాలెం మాజీ గ్రామ సర్పంచి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే కోట మండలంలోని దైవాలదెబ్బ వద్ద స్వర్ణముఖి నది ఒళ్ళు కట్టను కలెక్టర్ పరిశీలించిన అనంతరం స్థానిక టిడిపి నాయకులు చిల్లకూరు దశరధ రామరెడ్డి అక్కడి సమస్యలను వివరించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 29 మండలాలను తుఫాను తాకిడి మండలాలుగా గుర్తించడం జరిగిందన్నారు. బంగాళాఖాతంలో కాకినాడ, వైజాగ్‌కు సుమారు 900 కిలోమీటర్ల దూరంలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందన్నారు.భారీ వర్షాలు వరదల కారణంగా తిరుపతి ప్రాంతంలో నలుగురు పిల్లలు నదిలోకి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, తూర్పు కనుపూరు ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ చిల్లకూరు దశరామిరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, దువ్వూరు వెంకటరమణారెడ్డి, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, దోసకాయల కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## వసుంధర జ్యువెలర్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మేయర్ డాక్టర్ శిరీష

**తిరుపతి మేజర్‌న్యూస్:** తిరుపతి రేణిగుంట రోడ్డు హొటల్ బ్లిస్‌లో వసుంధర గోల్డె అండ్ డైమండ్స్ వారు ఏర్పాటు చేసిన రెండు రోజుల (26,27)జ్యువలరీ ఎగ్జిబిషన్ ను తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ వసుంధర గోల్డ్ అండ్ డైమండ్ అంటే మనందరికీ తెలిసిన బ్రాండే,అందరికీ అందుబాటులో గోల్డ్ అండ్ డైమండ్స్ అందించడం వీరి ప్రత్యేకత అన్నారు. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో బ్రాంచులు కలిగి ఉన్న వీళ్ల ప్రతి సంవత్సరం లాగానే తిరుపతిలో రెండు రోజులు జ్యువెలరీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన కలెక్షన్స్ మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటాయన్నారు. ప్రజల అవకాశానికి చేర్చుకోవాలన్నారు. అనంతరం వసుంధరగోల్డెన్ అండ్ డైమండ్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీదేవి మాట్లాడుతూ తిరుపతి నగర ప్రజలకు అందుబాటులో మంచి మంచి కలెక్షన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారుమహిళలందరికీ నచ్చే విధంగా చిన్న కలెక్షన్ నుంచి పెద్ద కలెక్షన్స్ వరకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.అంతేకాక విజయవాడ షోరూమ్ ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక లక్కీ డ్రా ఏర్పాటు చేశామని, ఇందులో రెండు లక్షలపైన కొనుగోలు చేసిన వారికి కూపన్ ఇస్తామన్నారు. సోమవారం సాయంత్రం 7 గంటలకు నిర్వహించే లక్కీ డ్రాలో కూపన్ ద్వారా గెలుపొందిన వారికి డైమండ్ రింగ్ బహుమతిగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వసుంధర గోల్డ్ అండ్ డైమండ్స్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.




## అధికారులు అప్రమత్తంతో తప్పిన పెనుప్రమాదం

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలానికి సంబంధించిన ఊటువంక చెరువుల లీకేజీని పూడ్చిన మండల అధికారులకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అధికారుల అప్రమత్తంతో పెను ప్రమాదం తప్పింది. ఆదివారం మండలంలోని వూట వంక చెరువు దెబ్బ తినడంతో స్థానికులు విషయాన్ని తహసిల్దార్ బాబురాజేంద్రప్రసాద్‌కు సమాచారం వెంటనే తెలియజేయడంతో ఇరిగేషన్ సిబ్బందిపోలీస్ సిబ్బంది మండల సంబంధింతఅధికారులతో మండల సమన్వయంతో కలిసి సంఘటన స్థలాన్ని చేరుకున్నారు.వెంటనే 60 లోడ్లు మట్టితో పాటు ఇసుక తెప్పించి దెబ్బతిన్న చెరువును పూడ్చడంతో పెనుప్రమాదం తప్పింది. దీంతో ప్రజలు అధికారులు వెంటనే స్పందించడంతో జిల్లా కలెక్టర్ వారికి మండల అధికారులకు ధన్యవాదాలు తెలియజేసిన గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు అందరూ ఏకముగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.



## చిల్లకూరులో కోటి సంతకాల సేకరణ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావి విభాగం అధ్యక్షులు నందవరం సుబ్బారావు ఆధ్వర్యంలో కోటిసంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ మేరుగ మురళీధర్ పాల్గొన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా గవర్నర్ అందించబోయే పత్రుల మీద పలువురు సంతకాలు చేసి తమ నిరసన తెలియజేశారు. మేరుగ మురళీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రజలు నిరసిస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఏమాత్రం లెక్కచేయకుండా ఏకపక్షంగా ముందుకు పోవడం దుర్మార్గం అన్నారు. మెడికల్ కళాశాలలను తన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులకు ఎకరా రూ.100 కు అప్పనంగా కట్టబెడుతూ ప్రభుత్వ సొమ్మును దోచిపెడుతున్నారని మండిపడ్డారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకునే దిశగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎన్నో రకాలుగా పోరాడుతుందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటుకరణను అడ్డుకునే దిశగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాఉద్యమం చేపట్టేందుకు నిర్ణయించారన్నారు. అందులో భాగంగా వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి కోటి మంది సంతకాలు చేసిన పత్రులను గవర్నర్‌కి అందించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా పోరాటం సాగించనున్నామన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకొచ్చి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగస్వాములు అవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే 20 రోజులు పాటు ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి విజయవంతంగా నిర్వహించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి వేమారెడ్డి కుమార్ స్వామి రెడ్డి, రవీంద్ర(తీపనూరు), సనత్ కుమార్ రెడ్డి, వెందోటి చక్రపాణి రెడ్డి, వైఎస్ఆర్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్యాడెట్ ఆనంద్‌కు రజితం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బెంగళూరు వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక ప్రీమియర్ ఈక్వెస్ట్రియన్ లీగ్ 2025లో తిరుపతికి చెందిన 2వ ఆంధ్ర ఆర్ అండ్ వీ ఎన్సీసీ యూనిట్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న గుర్రపు రైడర్ క్యాడెట్ ఆనంద్ అసమాన ప్రతిభ కనబరచి రెండవ స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించారు. దేశవ్యాప్తంగా అగ్రశ్రేణి రైడర్లు పాల్గొనే జాతీయస్థాయి లీగ్ పోటీలలో అసాధరణ ప్రతిభ కనబరచి పలువురు ఎన్సీసీ ఉన్నత స్థాయి అధికారుల మన్ననలు పొందారు. తిరుపతి ఎన్సీసీ ఆర్అండ్వీ విభాగం అధికారులు మాట్లాడుతూ గుర్రపు రైడింగ్లో భాగమైన డ్రెస్సేజ్ విభాగం లో క్యాడెట్ ఆనంద్ ప్రతిభ చూపి రెండవ స్థానంలో నిలవడం ప్రశంసనీయమని, తిరుపతి ఎన్సీసీ ఆర్ అండ్ వీ యూనిట్‌కు గర్వకారణమని కొనియాడారు.

## పలమనేరులో కుండపోత వర్షం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరులో కుండపోత వర్షం వల్ల జనజీవనం స్తంభించి పోయినది. ఇటీవల వర్షాలకు అన్ని చెరువులు కుంటలు నిండి మొరవ వెళుతున్నాయి. అందులో భాగంగా కురిసిన వర్షానికి పట్టణంలో ఉన్న జనతాబజార్‌లోకే ఒక అడుగుమేర నీరు నిలిచి పోవడంతో అందులో ఉన్న వస్తువులన్నీ తడిసి ముద్దయ్యాయి. జనతా బజార్‌లోకి ఇంత పెద్ద వర్షం పడటం ఇదే మొట్టమొదటిసారి. నిత్యవసర వస్తువులన్నీ తడిసి ముద్దయ్యాయన్నారు. చాలా వరకు నష్టం జరిగి ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సిబ్బంది మొత్తం జనతా బజార్లోకి వచ్చిన నీరును బకెట్లతో తోడి నీటిని బయట వేస్తున్నారు. ఈ సమాచారాన్ని మేనేజర్ బాలాజీ అధ్యక్షులుకు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఆయన వెంటనే అక్కడికి చేరుకొని నీటిని తోడి వేస్తున్నారు.



## ఘనంగా 13 వార్షికోత్సవ ఆలయ పూజలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతపూడి గ్రామంలో కొలువైయున్న శ్రీ భవానీ దేవి సమేత భవలింగేశ్వర స్వామికి 13వ వార్షికోత్సవ ఆలయ వేడుకలు గ్రామస్తుల సహకారం తో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం పురస్కరించుకుని ఆలయంలో గోపూజ, గణపతి పూజ, కలిశారాధన, రుద్రాభిషేకము, రుద్ర హెూమం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం వైభవంగా ప్రధాన అర్చకులు సాయి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. తదుపరి సాగి జితేంద్ర నాయుడు ధర్మపత్ని మాధవి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణను భక్తులను పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త టీజేఎస్ మణి నాయుడు, అధ్యక్షులు నిమ్మల మునిరత్నం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కృష్ణాపురం జలాశయాన్ని పరిశీలించిన సీఐ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయాన్ని సిఐ హనుమంతప్ప, ట్రైనింగ్ ఎస్సై రమేష్‌నాయక్ ఆదివారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డ్యాం పరిసర ప్రాంతాల్లో అప్రమత్తంగా చూడాలన్నారు. గుంటలు చెరువులు దగ్గర జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం కార్వేటినగరంలో ప్రయాణిస్తున్న ప్రైవేట్‌బస్సుల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన సీఐను సన్మానించిన టిడిపి నాయకులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరికి నూతనంగా విచ్చేసి పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ సురేష్ కుమార్‌ను తిరుపతి రూరల్ మండలం సి మల్లవరం టిడిపి ఇన్చార్జ్ మనోహర్ చౌదరి ఆదివారం ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. సిఐ మాట్లాడుతూ చంద్రగిరి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవని ఆయన తెలిపారు. సీఐను సన్మానించిన వారిలో బిజెపి నాయకులు నరేష్ కుమార్ నాయుడు, సీనియర్ పాత్రికేయులు జయచంద్ర, వెంకటరమణ, సురేష్ తదితరులు ఉన్నారు.



## కిలారిని పరామర్శించిన నెలవల

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న తల్వాయిపాడు గ్రామానికి చెందిన నాయుడుపేట ఏఎంసి వైస్ చైర్మన్ కిలారి గోపి యాదవ్‌ని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పరామర్శించారు. అనంతరం వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, గంగా బతిని శ్రీనివాసులు, బాలయ్య,భాస్కర్, నెలవల్లి సిద్దులు నాయుడు, చలపతి తదితరులు ఉన్నారు.



## చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అభినందల వెల్లువ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జోన్4 ప్రకాశం, ఎస్‌పిఎస్ నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు విడుదల చేసింది. ఆదివారం పలువురు పార్టీ నేతలు, విద్యార్థి విభాగం నేతలు పెద్ద ఎత్తున చెవిరెడ్డి నివాసం చేరుకుని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలను శాలువాలు, గజమాలలతో వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు ఘనంగా సత్కరించారు. అంతకుముందు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన విద్యార్థి విభాగం నేతలతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టాల్సిన కోటి సంతకాల సేకరణను బాధ్యతగా తీసుకోవాలన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో పార్టీ నేతలతో కలసి విద్యార్థి సంఘం నేతలు ప్రతి గ్రామంలో సంతకాల సేకరణ పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి సంఘం నేతలు పాల్గొన్నారు.

## మెంథా తుఫాను దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రజలు కొద్ది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, ముఖ్యంగా ముంచుకొస్తున్న మెంథా తుఫాను దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కె.కొండప్ప నాయుడు కోరారు. మండల పరిధిలోని పాముల కాలవ, కరిపేటికాలవ, సముద్రంలోకి, పులికాట్ సరస్సులోకి పరిసర గ్రామప్రజలు చేపల వేటకు, సరదాగా ఈత కొట్టడానికి ఎట్టి పరిస్థితుల్లో వెళ్ల కుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. ఇదివరకే తహసీల్దార్ ఎన్.శరత్ బాబు గ్రామాలలో రెవెన్యూ సిబ్బంది ద్వారా దండోరా వేయించడం జరిగిందని అంతేకాకుండా సోషల్ మీడియా ద్వారా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తున్నామన్నారు. అంతేకాకుండా తీర ప్రాంత గ్రామాలైన వేనాడు, కుప్పం ప్రాంతాలలో తుఫాను దృష్ట్యా అధికారులు సూచనలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. మండల పరిధిలో ప్రతి గ్రామంలో చిన్నపిల్లలను, బడి ఈడు పిల్లలను నీటి గుంటల దగ్గరికి వెళ్లనివ్వకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు రెవెన్యూ, పోలీస్ అధికారులు సూచనలు పాటిస్తూ ప్రజలు ధైర్యంగా తుఫాను ఎదుర్కొందామని మండల అధికారులు ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటారని ఆయన ప్రజలకు మీడియా ద్వారా ధైర్యం చెప్పారు.

## రోజా 10 సంవత్సరాలు దాచుకోవటం.. దోచుకోవటం తప్ప అభివృద్ధి ఏరూపాన లేదు

### ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న మీరు నియోజవర్గానికి ఏం అభివృద్ధి చేశారు

### నగరి పట్టణ తెలుగుదేశం పార్టీ డిమాండ్



**నగరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నగరి పట్టణ రూరల్ నాయకులు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు మాజీ ఎమ్మెల్యే రోజా మాట్లాడుతూ అభివృద్ధి అంటూ ఏది జరగలేదని శూన్యమని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్రంలో అనేక సంక్షేమాల కార్యక్రమం జరుగుతుండగా నగరిలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుచున్న అనే విషయం ఆమె తెలియటం లేదు 15 నెలల కాలంలోనే సుమారు 650 మందికి సీఎంఆర్ఎఫ్ పార్టీలు అతీతముగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకొని ప్రభుత్వం ద్వారా సహాయం చేసినటువంటి మహోన్నత వ్యక్తి గాలి భానుప్రకాష్ తెలిపారు. నగరి నియోజకవర్గ స్థాయిలో రెండు మున్సిపాలిటీలు ఐదు మండలాలలో సిమెంటురోడ్లు సిమెంటు కాలువలు 100కోట్లకు పైగా అభివృద్ధి జరుగుతున్న విషయం ఈమె కంటికి తెలియదా ఒకరోజు నగరిలో ఒకరోజు చెన్నైలో ఒకరోజు విజయవాడలో ఉన్న ఈమె భాను ప్రకాష్‌ని విమర్శించటం సరికాదని 10 సంవత్సరాల ఉన్న మీరు దాచుకోవటం దోచుకోవటం తప్ప అభివృద్ధి ఏ రూపాన లేదు సంక్షేమ కార్యక్రమాలు చేయు నాయకున్ని విమర్శించటం తగదని తెలుపుతూ ఏ ఒక్క తెలుగుదేశం కార్యకర్త అడ్డదారిలో గ్రావెల్ గాని మట్టి గాని రవాణా చేయటంలేదని నిరూపణ చూపించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుణశేఖరు కార్యదర్శి శ్రీనివాస రూరల్ బ్యాంక్ బాలాజ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి నాయుడు ఆలయ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, దేశమ్మ ఆలయ ధర్మకర్త కె ఆర్ మనీ మాజీ జెడ్పిటిసి వెంకటరత్నం, యువత శ్రీధర్ ఆకుల అశోక్,మనోహర్, గోపి, మనీ, కె.వి సోమ, మునిరత్నం ఎం.వి.శ్రీనివాసన్, డాక్టర్ గుణశేఖర్ మైనార్టీ హుస్సేన్ సాహెబ్ పాల్గొన్నారు.

## చీటీల పేరుతో ఘరానా మోసం

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో చీటీల పేరుతో అరుణ్ కుమార్, కిరణ్ కుమార్ అనే ఇద్దరు అన్నదమ్ములు తడ మండలంలో అపాచీ కార్మికుల వద్ద దీపావళి చీటీ అని వారి వద్ద 18 లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేశారు. తడ పోలీసులు వివరాల మేరకు సూళ్లూరుపేట పట్టణానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు అపాచీ కార్మికులు వద్ద దీపావళి చీటీ అంటూ సిటీల పేరుతో డబ్బులు వసూలు చేసి కార్మికులను ఘరానా మోసం చేశారు. దీంతో లబోదిబోమంటూ కార్మికులు తడ పోలీసులకు ఫిర్యాదు చేశారని స్పందించిన తడ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తడ పోలీసులు వెల్లడించారు.

## ముగిసిన వైసీపీ పంచాయతీ కమిటీలు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చినట్టే రానున్న కాలంలో కార్యకర్తల సంక్షేమానికి,రక్షణకు పెద్దపీట వేసి పార్టీ పటిష్టతకు జగన్ మోహన్ రెడ్డి కృషిచేస్తారని చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం రేగడిదిన్నెపల్లి శివరాంపురం మఠం కెనుమాకుల పల్లి పంచాయతీలకు కమిటీల ఏర్పాటుకు సమావేశమయ్యారు. పంచాయతీల్లో కమిటీ మెంబర్లు కీలకమని జిల్లా ఉపాధ్యక్షుడు అన్నారు. ఈ పంచాయతీ కమిటీ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామస్థాయి పార్టీ బలోపేతానికి గ్రామ పంచాయతీ పార్టీ కమిటీల నియామకాన్ని చేపడుతూ పార్టీకి కష్టపడే వారికి అధిష్టానం ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని మండలపార్టీ కన్వీనర్ దండపాణి అన్నారు. మండల పరిధిలోని పార్టీ సమావేశాలు ఏర్పాటు ఒక పంచాయతీకి 15 మందితో పంచాయితీ కమిటీలను ఎంపిక చేశారు. మాజీ రెస్కో చైర్మన్ చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ పార్టీకి పట్టుకొమ్మలైన కార్యకర్తలకు జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన డిజిటల్ బుక్ కొండంత అండ అని,కార్యకర్తలకు భీమాసౌకర్యం, గుర్తింపు కార్డులు అందజేయడానికి పార్టీ కృతనిశ్చయంతో ఉందన్నారు. రేగడిదిన్నెపల్లి పార్టీ అధ్యక్షుడిగా ధనంజయ శివరాంపురం పార్టీ అధ్యక్షుడుగా శంకర్‌రెడ్డి మఠం పార్టీ అధ్యక్షుడుగా హరినాథ్ పెనుమాకలపల్లి పార్టీ అధ్యక్షుడుగా బాబు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ డైరెక్టర్ కృష్ణమూర్తి జిల్లా నాయకుడు వినోద్ కుమార్ మురళీమోహన్ రెడ్డి కో కన్వీనర్ నాద మణి, విజయ్ ఎంపీటీసీ రాజప్ప సర్పంచులు గోపాల్ భాస్కర్ రెడ్డి సోమరామిరెడ్డి నడింపల్లి చలపతి, మురుగేష్ సురేష్ మనీ శ్రీరాములు గజ్జల రమేష్, భాష, చంద్ర, నాయకులు పాల్గొన్నారు.

# తిరుమలలో నిండు కుండలా జలాశయాలు

## పాపవినాశనం డ్యామ్ వద్ద టీటీడీ చైర్మన్ ప్రత్యేక పూజలు



**తిరుమల, మేజర్ న్యూస్:** గత కొన్ని రోజులుగా తిరుమలలో కురిసిన వర్షాలతో జలాశయాలు నిండు కుండను తలపిస్తున్నాయి. నీటి నిల్వలు పూర్తిస్థాయికి చేరుకోవడంతో పాపవినాశనం డ్యామ్ వద్ద ఆదివారం టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి గంగ హారతి సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ తిరుమలలోని జలాశయాలు 95 శాతం నిండిపోవడం శుభ పరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు. పాపవినాశనం, గోగర్భం డ్యామ్ లు పూర్తిగా నిండిపోవడంతో గేట్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. భక్తుల అవసరం కోసం తిరుమలలో ప్రతిరోజూ 50 లక్షల గ్యాలన్ల నీరు అవసరమవుతుండగా తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ నుండి 25 లక్షల గ్యాలన్లు, తిరుమలలోని డ్యామ్ ల నుండి 25 లక్షల గ్యాలెన్ల నీటిని వినియోగిస్తున్నామన్నారు. తిరుమలలో 250 రోజుల నీటి అవసరాలకు సరిపడే నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. డ్యామ్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీటి అవసరాలను సక్రమంగా నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ శాఖను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అదేవిధంగా టీటీడీ చరిత్రలో రికార్డుస్థాయిలో మొదటిసారి ఈ ఏడాది భారీ విరాళాలు వచ్చాయని తెలిపారు. గడిచిన 11 నెలల కాలంలో టీటీడీ ట్రస్టులకు రూ.918 కోట్లు విరాళాలు అందినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఈ సత్య నారాయణ, ఈఈ లు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, సుధాకర్, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముక్కంటి సేవలో మంత్రి నాదెండ్ల మనోహర్



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఈవో బాపిరెడ్డి ఆయనకు స్వాగతం పలికారు.

స్వామి అమ్మవార్ల దర్శనానంతరం గురుదక్షిణా మూర్తి సన్నిధానంలో ఈవో శ్రీకాళహస్తీశ్వర క్షేత్ర మహత్యం పుస్తకాన్ని మంత్రికి అందజేశారు. అనంతరం స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. నూతనంగా పాలకమండలి చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ మంత్రి నాదెండ్ల మనోహర్ కు స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పాలక మండలి చైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కోలా ఆనంద్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ చోరీ



**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వెండ్లురు పాడు గ్రామంలో గుర్తు తెలియని దుండగులు శనివారం రాత్రి ఆలయ గేటు తాళాలు పగలకొట్టి ఆలయంలో ఉన్న హుండీని అపహరించారని గ్రామస్తులు పోలీసులు ఫిర్యాదు చేశారు. ఇటీవల వెంకటేశ్వర స్వామి తిరుణాలకు వసూలు చేసిన డబ్బులు కూడా హుండీలోనే ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తేడా వెంకటేశ్వర స్వామి తిరుణాలకు వసూలు చేసిన డబ్బులు కూడా హుండీలోనే ఉన్నట్లు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తడ పోలీసులు తెలిపారు.

# శ్రీ కపిలేశ్వరాలయంలో ముగిసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి హోమం





**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ కపిలేశ్వర స్వామివారి ఆలయంలో నెల రోజుల పాటు జరుగుతున్న హోమ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి హోమం ఘనంగా ముగిసింది. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 8 నుండి 11 గంటల వరకు పూజ, హోమం, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి మహాభిషేకం, కలశాభిషేకం, నివేదన, హారతి నిర్వహించారు.

**నేడు శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం :** హోమ మహోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 27వ తేదీ సోమవారం శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం జరుగనుంది. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి దివ్యకల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తారు గృహస్తులు రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్. వెంకయ్య చౌదరి దంపతులు, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులో పాల్గొన్నారు.

# "రాయలసీమ ప్రేమకథ" సినిమా ఆడిషన్స్



**కుప్పం, మేజర్ న్యూస్:** రాయలసీమ నేపథ్యంలో తెరకెక్కనున్న కొత్త సినిమా "రాయలసీమ ప్రేమకథ" ఆడిషన్స్ కుప్పం పట్టణంలోని సిరి కలాక్షేత్రం వేదికగా ఆదివారం నిర్వహించారు. ఈ చిత్ర దర్శకుడు గోపీ వర్మ, నిర్మాత రాజ శేఖర్ ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయతలుగా వ్యవహరించారు. ఈ ఆడిషన్ కార్యక్రమంలో 200 మందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నట్టు సిరి కళాక్షేత్రం వ్యవస్థాపకులు అంబా మహేష్, సునీతలు తెలిపారు. యువ ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన ఈ ఆడిషన్స్‌లో నటన, సంభాషణ, నృత్యం వంటి విభాగాల్లో పరీక్షలు నిర్వహించారు. ఎంపికైన వారికి షూటింగ్ లో పాల్గొనే అవకాశం కల్పించనున్నారు. సినిమా యూనిట్ సభ్యులు మాట్లాడుతూ, త్వరలోనే ఈ చిత్ర షూటింగ్ కుప్పంలో ప్రారంభమవుతుందని తెలిపారు. రాయలసీమ సాంస్కృతిక విలువలు, ప్రేమ, భావోద్వేగాలను ప్రతిబింబించే ఈ చిత్రం ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతిని అందించబోతుందని తెలిపారు.

# ప్రైవేట్ బస్సులపై జిల్లా అధికారుల మెరుపు దాడులు..

## - 13 ప్రైవేట్ బస్సుల స్వాధీనం - 27 ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు




**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** వివిధ ప్రాంతాల నుండి తిరుపతికి వచ్చిన బస్సులను తిరుపతి నగరంలో విస్తృతంగా రవాణా శాఖ, పోలీస్ శాఖ వారు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. రవాణా శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు సూచనల మేరకు ఆదివారం ఉదయం వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. బస్సులో అనుకోకుండా సంభవించే అగ్ని ప్రమాదాల నుండి తక్షణమే జాగృతం కాగల అంశాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వాహనానికి సంబంధించిన ప్రధాన ధ్రువపత్రాలపై మాత్రమే కాకుండా వాహనంలో ప్రయాణికుల భద్రతకు వారి సురక్షిత ప్రాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలియజేశారు. శనివారం రాత్రి జరిగిన తనిఖీలలో 27 వాహనాలపై కేసు నమోదు చేయడం జరిగిందని. ఆదివారం ఉదయం జరిపిన తనిఖీలలో హైదరాబాద్ ,బెంగుళూరు, సేలం, మధురై, పాండిచ్చేరి, జబల్పూర్, నుండి తిరుపతికి చేరుకున్న 13 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని ముఖ్యంగా అగ్ని గుర్తింపు , హెచ్చరిక వ్యవస్థ ,ఎఫ్ డి ఎస్ ఎస్ అగ్ని వ్యాప్తి తగ్గింపు వ్యవస్థ వాహనాల్లో లేని కారణంగా 13 వాహనాలపై కేసులు నమోదు చేసుకుని వాహనాలను స్వాధీన పరుచుకుని మంగళం ఆర్టీసీ డిపోకు తరలించారు. ఈ తనిఖీలలో అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, నగర డిఎస్పి భక్తవత్సలం, ట్రాఫిక్ డిఎస్పి భక్తవత్సలం సీఐలు మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, మోహన్ కుమార్ ఆంజనేయ ప్రసాద్ ఆంజనేయ వర్మ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# తాతయ్య గుంట గంగమ్మ ఆలయ అభివృద్ధి పనులకు ఆమోదం

**అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన చైర్మన్ మహేష్ యాదవ్    పాలకమండలి సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే ఆరణి**



**తిరుపతి, మేజర్ న్యూస్ :** శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆలయ పాలకమండలి చైర్మన్ నైనారు మహేష్ యాదవ్ అధ్యక్షతన ఆమోదించారు. ఆదివారం ఆలయంలో జరిగిన మొదటి పాలకవర్గ సమావేశానికి ఎమ్మెల్యే ఆర్ల జరిగిన మొదటి పాలకవర్గ సమావేశానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులతో పాటు అమ్మవారి గర్భాలయంలో వర్షపు చినుకులు కాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు ఆమోదించారు. ఇటీవల మృతి చెందిన దేవస్థానం ఉద్యోగి నాగరాజు కుమారుడికి ఉద్యోగం ఇచ్చేందుకు తీర్మానించి దేవాదాయ శాఖ అనుమతి కోసం పంపారు. ఒక పరిచారికుడు నియామకం, పంబలు వాయిద్య కారునికి నెలవారి జీతం ఏర్పాటు ఆమోదించారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ నుంచి వేద పారాయణం చేసేందుకు ఇద్దరు పండితులను ఏర్పాటు చేసుకునేలా తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో జయకుమార్, ఆలయ పాలకమండలి సభ్యులు గుణ, భాగ్యవల్లి, రాజా, రుద్ర కిషోర్, వరలక్ష్మి, విమల, చంద్రశేఖర్, శ్యామల, మధులత, వినుకొండ లక్ష్మణరావు లు పాల్గొన్నారు.

**ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన చైర్మన్...**

శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో చెప్పటాల్సిన అభివృద్ధి పనులపై చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఎప్పటికప్పుడు ఆలయంలో మిగిలిపోయిన నిర్మాణపు పనులు, భక్తుల సౌకర్యార్థం చెప్పటాల్సిన పనులపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చిస్తున్నారు. గంగమ్మ గుడి చైర్మన్ గా మహేష్ యాదవ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిత్యం పరితపిస్తున్నారు.



## ఘనంగా కన్నలి వాసు జన్మదిన వేడుకలు

**పెళ్లకూరు మేజర్ న్యూస్:** పెళ్లకూరు ఎస్సీ సెల్ అధ్యక్షుడు కన్నలి వాసు తెలుగుదేశం పార్టీ ప్రధాన నాయకుడు పెళ్ళకూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీలో కీలకపాత్ర పోషిస్తున్న కన్నలి వాసు కి తిరుపతి మాజీ ఎంపీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పుట్టినరోజును నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని పెళ్లకూరు మండలంలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి దోహదపడాలని సూచించారు.పలువురు టీడీపీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయనకు చరవాణిలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆధార్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

**ప్రిన్సిపల్ ఆచార్య సుధారాణి**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీయూ ప్రకాశం భవనంలో సోమవారం నుంచి మూడు రోజులు పాటు వైస్ ప్రిన్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుధారాణి కోరారు. ఆమె మాట్లాడుతూ వర్సిటీ ఆధార్ కేంద్రంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు, పరిశోధకులు ఆధార్ కార్డులో అడ్రస్సులో మార్పు, చేర్పులు, ఫోటో అప్డేట్ వంటి వివరాలను తపాలా శాఖ వారి సిబ్బంది సహకారంతో చూసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆపార్ ఐడి కార్డు రావాలంటే ఆధార్ కార్డులో ఎలాంటి తప్పులు లేకుండా టెన్త్ క్లాస్ మార్క్ లిస్ట్ ప్రకారం పూర్తి పేరు అక్షరాలు వచ్చేలా ఆధార్ ను అప్డేట్ చేసుకోవాలని ఆధార్ కేంద్రం నిర్వాహకులు సూచించారు.

## అధిక శబ్దం చేసే సైలెన్సర్‌ను ఉపయోగించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు..సీఐ



పుంగనూరు మేజర్ న్యూస్: యువకులు ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దాలు చేసే సైలెన్సర్లను ఉపయోగించి వాహనా లు నడిపితే కఠిన చర్యలు తప్పవని సిఐ సుబ్బరాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అలా నడిపిన వారి పైన వారి తల్లిదండ్రుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు .

## మంత్రి నాదెండ్ల ను కలిసిన కాపునాడు సేవా సమితి నేత

**తిరుపతి, మేజర్ న్యూస్:** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు స్వగృహములో ఆదివారం రాష్ట్ర కాపునాడు సేవా సమితి ఉపాధ్యక్షులు మధు రాయల్ మర్యాదపూర్వకంగా కలిశారు. మధు రాయల్ జనసేన పార్టీలో చేస్తున్న సేవలను మంత్రికి ఎమ్మెల్యే శ్రీనివాసులు తెలిపారు. మధు రాయల్ కు త్వరలో ప్రకటించబోయే నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పిస్తామని మంత్రి భరోసా కల్పించారు.



## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ హరిజనవాడలో కుప్పం ప్రియా నర్సింగ్ హోమ్ అదినేత డాక్టర్ సుధీర్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.పంచాయతీ పరిధిలో 250మంది పేద ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, కుప్పం నియోజకవర్గ ఇంచార్జి పి.ఎస్.మునిరత్నం,డీఎస్పీ పార్థసారథి, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ , మాజీ ఎంపీపీలు, సాంబశివం, డాక్టర్ వెంకటేష్, మాజీ ఎఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, జేకే సంతోష్, బాలు మునిరత్నం, బీరప్ప, వెంకటాచలం, అన్ని విభాగల డాక్టర్లు పిఆర్ ఓ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 29న గుడిపాల మండలంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

**సీనియర్ జనసేన పార్టీ చిత్తూరు జిల్లా నేత పగడాల శశికాంత్**



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈనెల 29న గుడిపాల మండలంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించినట్లు సీనియర్ జనసేన పార్టీ చిత్తూరు జిల్లా నేత పగడాల శశికాంత్ తెలియజేశారు. ఇందులో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు రోజుల చిత్తూరు ఉమ్మడి జిల్లాల పర్యటన ముగించుకుని తిరుగు పయనమైన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్.., ఆదివారం రేణిగుంట విమానాశ్రయంలో గుడిపాల మండలంలో నిర్వహించ తలపెట్టిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ ఆహ్వాన పత్రికను పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ జనసేన పార్టీ చిత్తూరు జిల్లా నేత పగడాల శశికాంత్ మాట్లాడుతూ... పార్టీ శ్రేణులంతా సమిష్టిగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినట్లు వివరించారు. అదే సమయంలో ప్రజా సంక్షేమాన్ని కోరి కూటమి ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న మంచి పనుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపినట్లు ఆయన వెల్లడించారు. పార్టీ అధిష్టానం సూచనల మేరకు ఉన్నత ఆశయంతో నిర్వహిస్తున్న జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, తమ ఐక్యతను చాటాలని ఈ సందర్భంగా పగడాల శశికాంత్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ ఆహ్వాన పత్రికను మంత్రితో కలిసి ఆవిష్కరించిన వారిలో జనసేన నేతలు డాక్టర్ పసులేటి హరిప్రసాద్, సుభాషిని, తాతంశెట్టి నాగేంద్ర, కిరణ్ రాయల్, మై ఫోర్స్ మహేష్, రాజారెడ్డి, దేవర మనోహర్ తదితరులు ఉన్నారు.

# ఏ.పీ.ఎన్జీజీవో సంఘం సభ్యత్వ నమోదు ప్రారంభం




**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు తాలూకా ఏ.పీ.ఎన్జీజీవో సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం స్థానిక ఎన్జీవో హోమ్ ఆవరణలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు ఆనందబాబు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ఉద్యోగుల ఐక్యతే బలం! మన సమస్యల పరిష్కారం మన సంఘం బలంపై ఆధారపడి ఉంటుంది. ప్రతి ఉద్యోగి సంఘంలో చేరి సంఘానికి శక్తినివ్వాలి," అని పిలుపునిచ్చారు.పలమనేరు తాలూకా పరిధిలోని పలమనేరు మున్సిపాలిటీ, పలమనేరు రూరల్, గంగవరం, బైరెడ్డిపల్లి, వీకోట మండలాల్లో పనిచేస్తున్న గెజిటెడ్, నాన్ గెజిటెడ్, గ్రామ-వార్డు సచివాలయ సిబ్బంది మూడు సంవత్సరాలకు గానూ అందరూ రు :300 రుసుము చెల్లించి రసీదు పొందుతూ సభ్యులుగా నమోదు కావాలని ఆయన కోరారు. ప్రతి మండలంలో ప్రతి కార్యాలయాన్ని సంప్రదించి సభ్యత్వాన్ని విస్తరించేందుకు కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు చురుకుగా ముందుకు రావాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర అధ్యక్షుడు ఏ .విద్యాసాగర్, జిల్లా అధ్యక్షుడు కె.వి.రాఘవులు నేతృత్వంలో ఏ.పీ ఎన్జీజీవో సంఘం చేస్తున్న నిబద్ధతతో కూడిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక్కొక్కరు సభ్యత్వం తీసుకుంటే సంఘం శక్తి సుశక్తిగా మారుతుంది!" అని కార్యదర్శి జయమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు (గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం) హరి, జిల్లా అధ్యక్షుడు రమణ, దాము, గణేష్, జ్ఞానేశ్వర్, సురేష్, వేణు, మోహన్, రామ్ ప్రసాద్,పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా మృతి

**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరు సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా మృతి బాధాకరమని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశికుమార్ పేర్కొన్నారు. ఈయన మృతి పట్ల సీపీఐ రాష్ట్ర కార్యవర్గ దర్శి సభ్యులు జి హరినాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామా నాయుడు, తిరుపతి సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ సంతాపం తెలిపారు. శశి కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ కాలేషా మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన తుది శ్వాస వరకు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారు అన్నారు. గూడూరు పట్టణంలో పేదలకు నివేశ స్థలాల కోసం పోరాటంచేశారు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారు అన్నారు. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. అనంతరం ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నియోజవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సివిఆర్ కుమార్, నారాయణ, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఎఐవైఎఫ్ నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు కాలేషా మృత దేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. సోమవారం మధ్యాహ్నం గూడూరు పట్టణంలో అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు.



## నాదెండ్ల మనోహర్‌ను కలిసిన ఆకుల భాగ్యలక్ష్మి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిర్వహించిన సమావేశానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రేణిగుంట జనసేన వీరమహిళ పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి. వీరితో పాటు అనురాధ, త్యాగరాజులు, మునికృష్ణ, బసవ పున్నయ్య, సారథి, శ్రీనివాసులు మరియు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ కార్యకర్త మృతి బాధాకరం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తెలుగు యువత నాయకుడు పులి వెంకటేష్ యాక్సిడెంట్లో మృతి చెందడం బాధాకరం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతి నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు తెలిపారు. తొట్టంబేడు మండలం, దిగువ కొనతనేరి హరిజనవాడకు చెందిన మాజీ సర్పంచ్ పులి గంగయ్య కుమారుడు పులి వెంకటేష్ పెళ్లిరోజు సందర్భంగా వారి సతీమణితో కలసి అత్త గ్రామమైన గుత్తి వారి పల్లెకు వెళ్లి వారి అత్తమామ ఆశీర్వాదం తీసుకోవాలని, సాయంత్రం భార్యతో కలసి బయలుదేరడంతో యాక్సిడెంట్లో ఆర్ మల్లవరం వద్ద పులి వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందడంతో వారి భార్య అపస్మారక స్థితిలో పడిపోవడంతో అంబులెన్స్లో హాస్పిటల్‌కి తరలించారు. విషయం తెలుసుకున్న పులి శ్రీకాంత్ వారి బంధువులు హాస్పిటల్‌కి వెళ్లి పోలీసులకు సమాచారం అందివ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం భౌతిక కాయాన్ని స్వగ్రామమైన కొణతనేరి హరిజనవాడకు తరలించారు. వెంకటేష్ మృతి దేహానికి గాలి చలపతి నాయుడు, మండల మాజీ పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, మాజీ ఎంపీపీ కోవి పోలమ్మ, పులి శ్రీకాంత్ పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. చంద్రన్న బీమా క్రింద మీ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుం టామని, చలపతి నాయుడు, గాలి మురళి నాయుడు ఎమ్మెల్యే వెంకటసుధీర్ రెడ్డితో మాట్లాడి చంద్రన్న బీమా కల్పిస్తామని భరోసా కల్పించారు.



## శివ ప్రకాష్ రాజు ఆత్మీయ విందు

**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** పాలసముద్రం ఆరోగ్య కేంద్రం కమిటీ చైర్మన్ శ్యామల శివ ప్రకాష్‌రాజు ఏర్పాటుచేసిన ఆత్మీయ విందుకు ఆయన సన్నిహితులు దాదాపు 300 మంది రాజకీయాలకు అతీతంగా పాల్గొనడం విశేషం శివప్రకాష్ రాజు మాట్లాడుతూ ఈ విందు రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేకుండా కేవలం నా స్నేహితుల కోసమే ఈ విందు ఏర్పాటు చేశామని నవంబర్‌లో నా పుట్టినరోజు వస్తుండడంతో ఆరోజు నా సొంత కార్యక్రమాలు ఉన్నందువల్ల ముందుగానే విందు ఏర్పాటు చేశానని నాపై అభిమానంతో నా సన్నిహితులు ఇంతమందిరావడం చెప్పలేనంత సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు విందులో పాల్గొన్నారు.



## డివైడర్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే వ్యక్తి మృతి

**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** డివైడర్ను ఢీకొట్టడంతో చెందిన సంఘటన స్థానికుల సమాచారం మేరకు ఎగువ తవణంపల్లి మండలం అమరరాజా ఫ్యాక్టరీలో పనిచేస్తున్న నాగరాజు అనే వ్యక్తి బైక్లో వస్తుండగా అదుపుతప్పి ఐరాల మండలం చిగరపల్లి వద్ద డివైడర్ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తును ప్రారంభించారు.



## జర్నలిస్టుల సంక్షేమమే జాప్ యూనియన్ ధ్యేయం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలో జాప్ యూనియన్



33వ మహా సభకు ముఖ్య అతిథులు జాప్ యూనియన్ వ్యవస్థాపాక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిపతి ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా జాప్ యూనియన్ అధ్యక్షులు జాన్ బాబు,ప్రధాన కార్యదర్శి ఫైరోజ్ బాషా,ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, ఆర్గనైజింగ్ సెకరేట్రీ ఉమాశంకర్‌ల అధ్యక్షతన ఆదివారం నగరంలోని స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలలోని జాప్ యూనియన్ అతిరథ మహారదులు, జర్నలిస్ట్ మిత్రులు హాజరుకావడం జరిగింది. జాప్ యూనియన్ మహాసభ సమావేశంలో వ్యవస్థాపాక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాత్రికేయులు ఎదుర్కొనే సమస్యలను ప్రస్తావించనన్నట్లు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్)రాష్ట్ర వ్యాప్తంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను జర్నలిస్ట్‌లకు జాప్ యూనియన్ ఎల్లవేళల అండగా ఉంట్టుందని, రానున్న రోజుల్లో జర్నలిస్ట్‌ల అభ్యున్నతకి పాటు పడుతుందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రవీంద్ర బాబు మాట్లాడుతూ సమాజానికి నాల్గవ స్థంభంగా ఉన్న జర్నలిస్ట్‌ల అభ్యున్నతయే ధ్యేయంగా పని చేస్తుందని, యూనియన్‌లోని జర్నలిస్ట్ సభ్యులకు ఎటువంటి సమస్యలు వచ్చిన ముందుండి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి పతి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో మహాసభ కు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో జాప్ సభ్యులు హాజరయ్యారవడం జరిగిందని, మన ముఖ్యమంత్రి చంద్రబాబు, సమాచార శాఖ మంత్రి పార్థసారథి మరియు సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్రంలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం జాతీయస్థాయిలో ప్రస్తావించి ప్రత్యేకంగా తీర్మానం కూడా చేయనున్నమని తెలిపారు. ముఖ్యంగా పాత్రికేయులకు సంబంధించి ఆరోగ్య భీమా, పెన్షన్ ఉద్యోగ భద్రత, సకాలంలో అర్హులైన పాత్రికేయులు అందరికీ అక్రిడిటేషన్ కార్డులు, రైలు ,బస్సుల్లో రాయితీలు వంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో పాత్రికేయులకు ఇల్లు ఇళ్ల స్థలాల మంజూరు ఈ అంశంపై సంబదిత మంత్రి త్వరలోనె జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారని ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్ట్‌ల సంక్షేమం కోసం ముందుకురావడం హర్షించదగ్గ విషయం అన్నారు. సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళ ప్రధాన కార్యదర్శి హేమావతి. చిత్తూర్ నగర్ టిడిపి అధ్యక్షులు నరేష్ చౌదరి, పచ్చప్ప, 30వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రమీల ఆనంద్, బిజెపి రాష్ట్ర నాయకులు చిట్టిబాబు. అడ్వకేట్ భాస్కర్, ప్రముఖులు చంద్రశేఖర్, నరేష్,ఆరని శ్రీనివాసులు, చిట్టిబాబు చిత్తూరు,తిరుపతి, అన్నమయ్య, శ్రీకాకుళం, విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం, కడప, కర్నూలు రాష్ట్రంలోని పలు జిల్లాల జాప్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, యూనియన్ సభ్యులు, జర్నలిస్ట్ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మెంథా'తుఫాన్ ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో వాతావరణ శాఖ భారీ నుండి అతి భారీగా వర్షాలు ఉండే అవకాశం ఉండడంతో ప్రజలందరూ అప్రమత్తంగా, అత్యంత జాగ్రత్తగా ఉండాలని పెద్దపంజాణి తహసీల్దార్ హనుమంతు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మండలంలో చెరువులు, కుంటలు నిండిపోయి నందున పిల్లలను చెరువులు, వంకలవద్దకు పంపకూడదని తెలిపారు. అనవసరంగా ఇళ్ల నుండి బయటకు రావద్దని, పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు ఇళ్లలోనే సురక్షితంగా ఉండవలసిందిగా తాసిల్దార్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైన సహాయ సహకారాలకు సంబంధిత విఆర్వో,పంచాయతీ సెక్రెటరీ, సచివాలయం సిబ్బందిని సంప్రదించాలన్నారు.

## హాస్టల్ ఉద్యోగి మృతి

### ఎస్వీడబ్ల్యూ కళాశాల హాస్టల్లో ఊపిరాడక ఉద్యోగికి గుండెపోటు

### ఆసుపత్రికి తరలించేలోపే తుదిశ్వాస విడిచిన ఔట్సోర్సింగ్ ఉద్యోగి

### రూ.25 లక్షలు తక్షణ సాయం అందించి ఆదుకోవాలి

### సీఐటీయూ డిమాండ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల హాస్టల్లో (కుక్) వంట మాస్టర్ గా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి టి ముద్దు కృష్ణ మృతి చెందారు. ఉదయం విధులకు హాజరైన ఆయన వంటగదిలో ఆవిరి ముఖానికి పెద్ద ఎత్తున తాకడంతో ఊపిరాడక పోవడంతో గుండెపోటుకు గురై తుది శ్వాస విడిచారు. అధికారులు వంటగదిలో తగిన సదుపాయలు కల్పించడంలో విఫలమయ్యారని కార్మిక సంఘాలు, తోటి ఉద్యోగులు మండి పడ్డారు. ఎస్వీ నగర్‌కు చెందిన ముద్దుకృష్ణకు ఇద్దరు పసిపిల్లలు ఉన్నట్లు సమాచారం. ఆయన మరణంతో కుటుంబంలో భార్య, పిల్లలు అనాధులుగా మారారు. ఆయన మరణాన్ని తెలుసుకున్న పిల్లలు, సతీమణి రోధన చుట్టుప్రక్కల వారిని కంటతడి పెట్టించింది.



**అధికారుల నిర్లక్ష్యానికి ఇంకెంత మంది బలి కావాలి...**

టీటీడీ విద్యాసంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందిపై పని ఒత్తిడి అధికమవడంతో ఒత్తిడికి గురై ప్రాణాలు వదులుతున్నారు. మరికొందరు దీర్ఘకాలిక వ్యాధులతో అనారోగ్యాలకు గురై విధుల నుంచి తప్పుకుంటున్నారు. పలు విద్యా సంస్థలలో ఇప్పటికే పదుల సంఖ్యలో సంఘటనలు జరిగినా టీటీడీ యాజమాన్యం మాత్రం చోద్యం చూస్తూ తమకు పట్టనట్టు వ్యవహరిస్తోందని విద్యాసంస్థలలో పనిచేస్తున్న నాల్గవ తరగతి శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగులు భోరున విలపిస్తున్నారు. ఒక్కో హాస్టల్లో వంటశాలలో కనీసం 15 మందికి పైగా ఉద్యోగులు పనిచేయాల్సి ఉండగా కేవలం 5 నుంచి 7 మాత్రమే పని చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**బాధిత కుటుంబానికి .25 లక్షలు చెల్లించాలి....** పద్మావతి డిగ్రీ కళాశాల హాస్టల్ ఉద్యోగి మరణానికి పనిఒత్తిడే కారణమని, హాస్టల్ ఉద్యోగులకు సరైన సదుపాయాలు లేవని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రమణ్యం ధ్వజమెత్తారు. విధి నిర్వహణలో ఊపిరాడకుండా గుండెపోటుకు గురికావడంతో తోటి ఉద్యోగులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే ప్రాణాలు కోల్పోయారి వైద్యులు చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్స్‌లో అవసరమైన సిబ్బంది లేకపోవడం, పని ఒత్తిళ్ల కారణంతోనే ఆయన మరణించారని ఆరోపించారు. ఇప్పటికే నలుగురు డ్యూటీ సమయంలో గుండెపోటుతో మరణించారని గుర్తు చేశారు. దాదాపు పదిమందికి పైగా రిటైర్డ్ అయ్యారని, వారు చేసే పని సొసైటీ ద్వారా పనిచేస్తున్న సిబ్బందిపై పడుతున్న కారణంగానే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. పని ఒత్తిడితో డ్యూటీ చేయలేక అల్లాడిపోతున్నారని, ఇష్టం ఉంటే చేయండి. లేకపోతే వెళ్లిపోండి అంటూ టీటీడీ అధికారులు వేధింపులు ఎక్కువ అయ్యాయని తెలిపారు. మరణించిన ముద్దు కృష్ణ కుటుంబానికి తక్షణ సాయంగా రూ. 25 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని, వారి కుటుంబంలో ఒక్కరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

**శ్రీకాళహస్తి జనసేన పార్టీ అభినందన సభలో మంత్రి నాదేండ్ల మనోహర్**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్** శ్రీకాళహస్తి పట్టణంలో జరిగిన జనసేన పార్టీ అభినందన సభలో ఆంధ్రప్రదేశ్ పౌరులు సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అంటే సామాన్య కార్యకర్త నుంచి ప్రతి ఒక్కరిని అభినందించే పార్టీ అని కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని జనసేన పార్టీ పౌర సంబంధాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం జనసేన పార్టీ పాలకమండలి అధ్యక్షుడు నియామకం సందర్భంగా ముఖ్యఅతిథిగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎప్పుడు పార్టీ కార్యకర్తలుకు అండగా ఉంటుంది అని పనిచేసే వారికి పదవులు తానంతట తానుగా వస్తాయని, జనసేన పార్టీ కుటుంబ సభ్యులు సభ్యత్వం తీసుకుంటే సరిపోదు. ప్రజల సమస్యలు కోసం పోరాటం చేయాలని గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేసే విధంగా కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్ , తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు నాయకులు,కార్యకర్తలు మాధవ్ మహేష్, కుమార్, మైనార్టీ నాయకులు జానీ భాష, చిరు, మండలం నాయకులు నియోజకవర్గం శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

**హెల్మెట్ భారం కాదు..భరోసా.. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం,మేజర్ న్యూస్:** సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రాణం కన్నా విలువైంది ఏది లేదు.. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.. చిన్న నిర్లక్ష్యం కుటుంబానికి పెద్ద దిక్కును దూరం చేస్తుంది. హెల్మెట్ దరిద్దాం.. సురక్షిత ప్రయాణాన్ని స్వాగతిద్దాం అన్నారు.హెల్మెట్ ధరించక పోవడంవల్ల రోడ్డు ప్రమాదాలలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ద్విచక్రవాహనచోదకులు సురక్షితంగా ఇంటికి చేరాలంటే తప్పనిసరిగా హెల్మట్ ధరించాలన్నారు.చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్రగాయాలు పాలై గోల్డెన్ అవర్స్‌లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. ముఖ్యంగా యువత తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మీ తల్లి తండ్రులు ఎంతో కష్టపడి పెంచి పోషిస్తున్నారని.. బండి నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని అలాగే డ్రింక్ చేసి డ్రంక్ డ్రైవ్ చేయవద్దు అని తెలిపారు.మీరు నష్ట పోవడంతో పాటు..ఎదురుగా ప్రమాదానికి గురయ్యే వారు వారి కుటుంబ సభ్యులు కూడా నష్టపోతారని అందరూ కూడా హెల్మెట్ ధరించాలని ఆయన కోరారు.

### దేవస్థానం పాలకమండలి సభ్యులు కోలా విశాలాక్షికి

## బిజెపి నాయకులు గాండ్ల శివ సన్మానం



**శ్రీకాళహస్తిచ మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలుగా ప్రమాణం చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సతీమణి కోలా విశాలాక్షి అక్కకి శ్రీకాళహస్తి పట్టణం భారతీయ జనతా పార్టీ రాజీవ్ నగర్ ఇన్చార్జి గాండ్ల శివ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, బిజెపి యువ నాయకులు, మహిళా మోర్చ సభ్యులు, కోలా ఆనంద్, అభిమానులు పాల్గొన్నారు.

## వెంకటేష్ మృతి దేహానికి నాయకుల శ్రద్ధాంజలి



**తొట్టంబేడు మేజర్ న్యూస్ ,** తొట్టంబేడు మండలం, కొనతనేరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగయ్య కుమారుడు వెంకటేష్ యాక్సిడెంట్లో మృతి చెందారు. ఆదివారం వారి పార్థివ దేహానికి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణయ్య నాయుడు, తిరుపాలు, శీను, మణి, కె ముకుందం, వెంకటసుబ్బయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** పెళ్లకూరు మండలం పెన్నేపల్లి వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. శ్రీకాళహస్తి వైపు నుండి నాయుడుపేట వైపు వెళ్తున్న రెండు కార్లు వెనుక ముందు వస్తున్న రెండు కారులో ముందు కారు అదుపుతప్పి పక్కకు రావడంతో వెనుక నుండి వస్తున్న మరో కారు వేగంగా ఢీకొట్టింది. కారులో ఉన్న నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలతో బయటపడినట్టు స్థానికలు తెలిపారు. గాయపడిన వారిని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన పై పెళ్లకూరు ఎస్ ఐ కె. నాగరాజు దర్యాప్తు చేపట్టారు.




### ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా

## ముందస్తు చర్యలు చేపట్టండి

**- తహసిల్దార్ లోకనాథం పిళ్లై**

**ఎస్ఆర్‌పురం, మేజర్ న్యూస్:** తుఫాను ప్రభావం వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్ఆర్ పురం మండల తహసిల్దార్ లోకనాదం పిళ్ళై ఆదేశించారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ కార్యాలయంలో గ్రామస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు మండలంలో తుఫాను ప్రభావం అధికంగా ఉండడంతో గ్రామీణ స్థాయి అధికారులు వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు పారిశుద్ధం లోపం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకు రాకుండా వాగులు వంకల దగ్గర జాగ్రత్త పాటించాలని తెలిపారు ప్రత్యేకంగా తల్లిదండ్రులు పిల్లలను వాగులు దగ్గరికి పోకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

## రచ్చబండ కార్యక్రమం విజయవంతం చేయండి

**వైసీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం**



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉన్న మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాలు సేకరణ,రచ్చబండ కార్యక్రమంలో భాగంగా నేడు మండలంలోని చెంబేడు, అర్ధమాల, పునబాక పంచాయతీ లో కార్యక్రమం జరుగుతుందని వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కిలివేటి సంజీవయ్య,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరవుతారన్నారు.ఈ సందర్భంగా మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

# చెక్కునత్తం పంచాయతీలో మెగా ఉచిత వైద్య శిబిరం





**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ హరిజనవాడలో ప్రియా నర్సింగ్ హోమ్ (డాక్టర్ సుధీర్ ఆసుపత్రి) ఆధ్వర్యంలో విశాలమైన మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పంచాయతీ పరిధిలోని సుమారు 250 పేద ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ ఉపాధ్యక్షుడు, కుప్పం నియోజకవర్గ ఇంచార్జి పి.ఎస్. మునిరత్నం, డిఎస్‌పి పార్ధసారథి, మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్, మాజీ ఎంపీపీ సాంబశివం, డాక్టర్ వెంకటేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, జె.కె. సంతోష్, బాలు మునిరత్నం, బీరప్ప, వెంకటాచలం, అలాగే విభిన్న విభాగాల వైద్యులు, ప్రచార ప్రతినిధి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. వైద్య శిబిరం ద్వారా ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవడంతో పాటు, గ్రామీణ ప్రాంత ప్రజల్లో వైద్య అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన పొందింది.

## గంగమ్మ ఆలయంలో ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**ఎర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** చిన్నగొట్టిగల్లు మండలంలోని శ్రీశ్రీశ్రీ కట్టమీద గంగమ్మ తల్లి



ఆలయంలో 18 అమ్మ వారి శక్తి పీఠాలు, శ్రీ వినాయక స్వామి, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నవగ్రహాలు ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంను శాస్త్రోక్తంగా ఆలయ ధర్మకర్త సామకోటి సహదేవరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 3:30కు అమ్మవారికి అభిషేకం, ఉదయం 4 నుండి 6 గంటల వరకు శుభలగ్నం నందు గణపతి, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, 18 శక్తి పీఠాలు, నవగ్రహాలు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. చినిగేపల్లె, మారసానివారి పల్లె, కురవ పల్లె, హరిజనవాడకు చెందిన అమ్మ వారి భక్తులు పాల్గొన్నారు. అమ్మ వారి ఆలయంలో జరిగే ఈ భూమిపూజ కార్యక్రమంలో నవధాన్యాలు, నవరత్నాలు, బంగారు, వెండి, నాణ్యాలు తీసుకొని వచ్చి భక్తులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో భూమి పూజలో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ ధర్మకర్త తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి చెందింది. ఆమె రైల్వే ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొంది. తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మహిళకు సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే తమను సంప్రదించాలని కుప్పం రైల్వే పోలీసులు తెలిపారు.



## సిఐటియు నూతన జిల్లా ప్రధాన కార్యదర్శిగా కే.శ్రీధర్ బాబు

**ఎస్‌ఆర్‌పురం మేజర్‌న్యూస్:** సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం చిత్తూరు జిల్లా వెలుగు విఓఏ



లా మూడువ మహా సభ నిర్వహించారు. నూతన కమిటీని గౌరవ అధ్యక్షులు గంగరాజు సిఐటియు అధ్యక్షులు గిరిధర్ గుప్తా ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది సిఐటియు జిల్లా అధ్యక్షులుగా పి.నాగరాజు ఎన్నికయ్యారు ఎస్ఆర్ పురం మండలానికి చెందిన వీఓఏ కె.శ్రీధర్ బాబు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా గాజగద్దంబ, ఉపాధ్యక్షులుగా రాజశేఖర్, ఉమా మహేశ్వర్, శిల్ప, భీమన్నా. సహాయ కార్యదర్శిలు దేశి రెడ్డి. దేవి,మంగమ్మ, నిలమ్మ లాను ఎనుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని మండలాలకు సంబంధించిన విఓఏలు హాజరవ్వడం జరిగింది.

## పోలీస్ పిల్లలు, స్కూల్ విద్యార్థుల వక్తృత్వ పోటీలు విజయవంతం





**చిత్తూరు(క్రైమ్), మేజర్‌న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ గెస్ట్ హౌస్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ పిల్లలు, స్కూల్ విద్యార్థుల కోసం తుది వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఏఆర్) శివానంద కిషోర్, ఏఆర్ డీఎస్పీలు చిన్ని కృష్ణ, మహబూబ్ బాష పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. "మహిళలు మరియు పిల్లలను లైంగిక దాడుల నుండి రక్షించడంలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై విద్యార్థులు సమాజ సమస్యలపై అవగాహనతో తమ ఆలోచనలను బలంగా వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శివానంద కిషోర్ మాట్లాడుతూ... మహిళలపై దాడులు కేవలం చట్టపరమైన సమస్య కాకుండా సామాజిక బాధ్యత అని గుర్తుచేశారు. ప్రతి విద్యార్థి సమాజంలో అవగాహన పెంచే దిశగా కృషి చేయాలని, అనుమానాస్పద ఘటనలు గమనిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వక్తృత్వ పోటీల్లో ప్రథమ బహుమతి రూ.5,000, ద్వితీయ బహుమతి రూ.3,000, తృతీయ బహుమతి రూ.2,000గా నిర్ణయించారు. విజేతలకు త్వరలో జరగబోయే ప్రత్యేక కార్యక్రమంలో ఎస్పీ తుషార్ డూడి బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ సుధాకర్, ఆర్ఐ డి.టి.సి వీరేశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎంపీ

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవను అభినందించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, వేదాంతపురానికి చెందిన నలుగురు బాలురు సరదాగా ఈత కెళ్ళి స్వర్ణముఖి నదిలో గల్లంతై.., విగత జీవులుగా మారడంపై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. స్వర్ణముఖీనదిలో గల్లంతైన వారి ఆచూకీ కోసం అహర్నిశలు శ్రమించి, మృతదేహాలను వెలికి తీయించి, తల్లిదండ్రులకు అప్పజెప్పి, బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని, తిరుపతి జిల్లా యంత్రాంగాన్నిఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభినందించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మొంథా' తుఫాన్ దూసుకొస్తోందనీ.., ప్రజలంతా జాగ్రత్తతో ఉండాలని, ప్రజా ప్రతినిధులు, అధికారుల సూచనల మేరకు నడుచుకోవాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.